

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


**Voice of the leader**

నేడు తెలుగుయువత ప్రపంచదేశాల్లో ఐటీ ఉద్యోగాలు చేస్తున్నారంటే అందుకు కారణం సిల్క్ డెవలప్‌మెంట్ సెంటర్లే. ఇంటర్, డిగ్రీ, బీటెక్ ఇలా చదువుకున్న యువతకు శిక్షణ ఇచ్చాం. సీమెన్స్ సంస్థ మన దేశంలో ఆరు రాష్ట్రాల్లో సేవలందిస్తోంది. సీమెన్స్‌పై కట్టుకథలు అల్లి విషప్రచారం చేశారు. నిరుద్యోగ యువత జీవితాల్లో నిప్పులు పోశారు. అబద్ధాలు ప్రచారం చేయడంలో వైసీపీ నేతలు ఆరితేరు. కోర్టులకు కూడా అసత్యాలు చెబుతున్నారు.

- నారా చంద్రబాబునాయుడు


## చంద్రన్న వెంటే తెలుగు ప్రజలు

2

## వైసీపీ ప్రభుత్వం, సీఐడీ చెబుతున్నవన్నీ కట్టుకథలే..

చంద్రబాబుపై ఆరోపణలను వాస్తవాలతో తిప్పికొట్టిన పట్టాభి

4


చంద్రబాబుతో ములాఖత్‌కు

# అనుమతి నిరాకరణ..

### ప్రభుత్వ తీరు అమానవీయం: భువనేశ్వరి



రాజమహేంద్రవరం: టీడీపీ అధినేత చంద్రబాబును కలిసేందుకు అయన సతీమణి నారా భువనేశ్వరి పెట్టుకున్న ములాఖత్ దరఖాస్తును శుక్రవారం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు అధికారులు తిరస్కరించారు. ములాఖత్‌కు అనుమతి ఇవ్వకపోవటంపై భువనేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్తను అక్రమంగా అరెస్ట్ చేసిన ప్రభుత్వం.. ఆయనను కలిసేందుకు అనుమతి ఇచ్చే విషయంలోనూ అమానవీయంగా వ్యవహరిస్తోందని ఆక్షేపించారు. నిబంధనల ప్రకారం ములాఖత్‌కు అవకాశం ఉన్నా తిరస్కరించటమేమిటని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబును ఇప్పటివరకు కుటుంబ సభ్యులు రెండుసార్లు కలిశారు. మొదటి సారిగా భువనేశ్వరి, లోకేశ్, బ్రాహ్మణి కలవగా, రెండోసారి.. గురువారం పవన్ కళ్యాణ్, బాలకృష్ణ, లోకేశ్ కలిసిన సంగతి తెలిసిందే. చంద్రబాబు అరెస్ట్ తర్వాత భువనేశ్వరి రాజమండ్రిలోనే ఉంటూ.. ఆయన ఆహారం, మందుల విషయాలు చూసుకుంటున్నారు. మరోవైపు, వారానికి మూడుసార్లు ములాఖత్ కు అవకాశం ఉన్నా.. భువనేశ్వరికి ములాఖత్ నిరాకరించడంపై టీడీపీ శ్రేణులు మండిపడుతున్నాయి.

స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లో వాస్తవాలు ఇవీ..

# ఎలాంటి అవినీతి జరగలేదు

### పూర్తి వివరాలతో వెబ్ సైట్ ఆవిష్కరించిన అచ్చెన్నాయుడు



అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌కు సంబంధించి పూర్తి వాస్తవాలతో కూడిన వెబ్ సైట్ ను ప్రజల ముందుకు తెలుగుదేశం పార్టీ తీసుకువచ్చింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం పార్టీ జాతీయ కార్యాలయంలో ఈ వెబ్ సైట్‌ను ఆవిష్కరించారు. వెబ్ సైట్‌లోని వివరాలు పరిశీలిస్తే, చంద్రబాబు ఏంచేశారో, యువత భవిత కోసం ఎంతగా తపనపడి, ఎంత ప్రణాళికాబద్ధంగా పనిచేశారో, ఈ ప్రభుత్వం ఏ విధంగా దుష్ప్రచారం చేస్తుందో ప్రజలకు తెలుస్తుందని అచ్చెన్నాయుడు వివరించారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ లో ఎలాంటి అవినీతి జరగలేదని నిరూపించే వాస్తవాలను ప్రతిరోజూ ప్రజల ముందు ఉంచుతున్నాం. చంద్రబాబునాయుడి లాంటి జాతీయ నాయకుడు తప్పుచేయలేరనే వాస్తవం

- మిగతా 2లో..

## ఏపీలో ఎమర్జెన్సీని మించిన పరిస్థితులు

**నిర్బంధం తీవ్రమైతే తిరుగుబాటు తప్పదంటూ జగన్‌పై లోకేష్ ఫైర్..**

న్యూఢిల్లీ: ఏపీలో ఎమర్జెన్సీని మించి పాలన కొనసాగుతుందంటూ యువనేత లోకేష్ ట్వీట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యవసర పరిస్థితి ఏమైనా విధించారా?. చంద్రబాబు అక్రమ అరెస్టుపై శాంతియుతంగా నిరసన తెలపాలనుకున్న విజయవాడలోని వివిధ కళాశాలల విద్యార్థులపై పోలీసుల జులుం దుర్మార్గం. సిద్ధార్థ, పీవీపీ ఇంజినీరింగ్ కళాశాలల్లోకి పెద్దఎత్తున పోలీసులు చొరబడటం ఎమర్జెన్సీని తలపిస్తోంది. కళా శాలలకు పోలీసులే సెలవు ప్రకటించడం వెనుక సైకో జగన్ ఆదేశాలే కారణం. నిర్బంధం తీవ్రమైతే తిరుగుబాటు ఉధృతం అవుతుందని గుర్తుంచుకోండి సైకో పాలకులారా అంటూ సీఎం జగన్‌పై లోకేష్ ట్విట్టర్‌లో ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆరోపణలు చేశారు..

# నిరూపించలేకపోయారు

- కుట్రపూరితంగా తప్పుడు కేసులో ఇరికించారు
- చంద్రబాబుకు జరిగిన అన్యాయం గురించి చెప్పేందుకే ఢిల్లీ వచ్చా: లోకేశ్



న్యూఢిల్లీ: చంద్రబాబుకు జరిగిన అన్యాయం గురించి చెప్పేందుకే తాను ఢిల్లీ వచ్చానని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పష్టం చేశారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడిని స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఏపీ సీఐడీ అరెస్ట్ చేసిన నేపథ్యంలో నారా లోకేశ్ ఢిల్లీ వచ్చారు. దేశ రాజధానిలో ఆయన శుక్రవారం సాయంత్రం జాతీయ మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడారు. చంద్రబాబు పట్ల ఎలా వ్యవహరించారో దేశ ప్రజలకు వివరిస్తానని తెలిపారు. నీతిపరులను అవినీతిపరులు జైలుకు పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అపరిమిత అధికారం అవినీతికి దారితీస్తుందని అన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ అంశంలో ఆరోపణలు అయితే చేశారు కానీ,

- మిగతా 3లో..

## నా పేరుతో తప్పుడు ప్రకటన

- వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా కుట్ర
- పార్టీ అనుబంధ విభాగాలను అప్రమత్తం చేసిన అచ్చెన్నాయుడు

అమరావతి: తన పేరుతో వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా విభాగం ఒకతప్పుడు ప్రకటనను ప్రచారం చేస్తోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. ఆ మేరకు పార్టీ అనుబంధ విభాగాలను అప్రమత్తం చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబునాయుడుకి మద్దతుగా వేలాదిమంది స్వచ్ఛందంగా పాల్గొంటున్న నిరసన కార్యక్రమాలు చూసి ఓర్వలేక వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా విభాగం తప్పుడు ప్రచారానికి తెరలేపింది. నా పేరుతో పార్టీ అనుబంధ విభాగాలను హెచ్చరిస్తూ ఒక ఫేక్ లెటర్ ను విడుదల చేసి ప్రజలను, పార్టీ కేడర్ ను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోంది. పార్టీ అనుబంధ విభాగాలన్నీ ప్రతి జిల్లాలో క్రియాశీలకంగా చంద్రబాబుకి మద్దతుగా అనేక కార్యక్రమాలు చేపడతున్నాయి. దయచేసి ఎవరూ ఈ తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని అచ్చెన్నాయుడు కోరారు.






# పోలీసుల జులుం

### కాలేజీలకు బలవంతంగా సెలవులు

### చంద్రబాబుకు మద్దతుగా ఆందోళనలు చేస్తారనే అనుమానం

అమరావతి: టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి అక్రమ అరెస్ట్‌కి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసనలు వ్యక్తం చేస్తున్న పార్టీ నేతలు, కార్యకర్తలపై అణిచివేతకు దిగుతున్న పోలీసులు ఇప్పుడు విద్యార్థులపై ఉక్కుపాదం మోపుతున్నారు. చంద్రబాబుకు విద్యార్థుల్లో భారీగా మద్దతు లభిస్తుండటంతో ప్రభుత్వం వారిపై జులుం ప్రదర్శిస్తోంది. విజయవాడ, విశాఖ నగరాల్లో

- మిగతా 2లో..

# చంద్రన్న వెంటే తెలుగు ప్రజలు

- అక్రమంగా జైలుకు పంపడాన్ని తెలుగుజాతి ముక్తకంఠంతో వ్యతిరేకిస్తోందన్న అచ్చెన్నాయుడు
- సీఐడీ, వైసీపీ ప్రభుత్వం చేస్తున్నదంతా దుష్ప్రచారమే
- కేబినెట్ ఆమోదంతోనే స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు
- శిక్షణా కేంద్రాల పరిశీలనకు వెళ్లనీయకుండా టీడీపీ నేతల్ని ఎందుకు అడ్డుకుంటున్నారు
- కాలేజీల యాజమాన్యాల్ని బెదిరించి ఎందుకు తాళాలేయిస్తున్నారు
- జగన్‌రెడ్డి ఇంతకింత మూల్యం చెల్లించుకుంటారు



అమరావతి: ఏమీలేని దానిలో ఏదో జరిగిందని దుష్ప్రచారం చేస్తూ చంద్రబాబు నాయుడిని అక్రమంగా అరెస్ట్ చేసి జైలుకు పంపడాన్ని తెలుగుజాతి మొత్తం ముక్త కంఠంతో వ్యతిరేకిస్తోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లో రూ.370కోట్లు అవినీతి జరిగిందని, చంద్ర బాబు నిధులు కాజేశారని కావాలనే సీఐడీ అధికారులు, వైసీపీ నేతలు, మంత్రులు, సిగ్గుమాలిన వ్యాఖ్యలు చేస్తున్నారని మండి పడ్డారు. తెలుగు ప్రజలందరూ చంద్రబాబు కు బాసటగా నిలుస్తున్నారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా నిరసనలుతెలుపుతున్నారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌కు సంబంధిం చి పూర్తి వాస్తవాలతో కూడిన వెబ్‌సైట్ (apskilldevelopmenttruth.com)ను శు క్రవారం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆవిష్కరించిన అనంతరం అచ్చెన్నాయుడు మాట్లాడుతూ సీఐడీ, వైసీపీ ప్రభుత్వం, అధికారంలో ఉన్నవారు చెప్పేది... చేసేం దంతా ముమ్మాటికీ దుష్ప్రచారమే అనడా నికి తాము వెబ్ సైట్లో వెల్లడించిన వివరా లే నిదర్శనమని స్పష్టంచేశారు. స్కిల్ డెవ లప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు అనేది కేబి నెట్ ఆమోదంతోనే జరిగింది. దానికి సం బంధించిన కేబినెట్ తీర్మానం ఇతర జీవో లన్నీ వెబ్ సైట్లో ఉంచాం. సీమెన్స్ సంస్థతో సంప్రదింపులు జరిపి, వారు ఏ రాష్ట్రాల్లో అయితే పనిచేశారో, ఆయా రాష్ట్రాల్లో జరి గిందాన్ని పరిశీలించాకే, ప్రాజెక్ట్ అమలుపై ముందడుగు వేశామన్నారు.

ఈ ప్రభుత్వ పతనంమొదలైంది కాబట్టే ఇంతపెద్ద తప్పు చేసింది

స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లో క్విడ్ ప్రోకో జరిగింది అంటున్న వారంతా ముందు అసలు ఆ మాట ఎక్కడ నుంచి పుట్టిందో, ఎవరు దాన్ని తెలుగు ప్రజలకు పరిచయం చేశారో తెలుసుకోవాలి. ఆధా రాలు లేకుండా, చంద్రబాబునాయుడికి, అచ్చెన్నాయుడికి, లోకేశ్‌కు ఫలానా వారి నుంచి డబ్బులు వచ్చాయని రుజువులు లేకుండా నోటికొచ్చినట్టు ఎలా ఆరోపణలు చేస్తారు? ఆధారాలు లేకుండానే చంద్ర బాబుని అరెస్ట్ చేసి, తరువాత విచారిస్తా మని చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ ప్రభుత్వానికి, ఈ ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి పతనం మొదలైంది.. కాబట్టే ఇంత తప్పుడు పనికి పాల్పడ్డారు. ప్రజా నాయకు డిని అన్యాయంగా అరెస్ట్ చేసి, జైలుకు పంపినందుకు ఇంతకింత మూల్యం చెల్లిం చుకుంటారని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

టీడీపీ నేతల్ని ఎందుకు అడ్డుకుంటు న్నారు..శిక్షణా కేంద్రాలకు ఎందుకు తాళా లేయిస్తున్నారు?

స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కేంద్రాల్లో ఎలాంటి పరికరాలు, సాఫ్ట్ వేర్ పరిజ్ఞానం లేదని సీఐడీ, జగన్ రెడ్డి ప్రభుత్వం ఎలా చెబుతాయి? శిక్షణా కేంద్రాల పరిశీలనకు వెళ్లకుండా టీడీపీ నేతల్ని ఎందుకు అడ్డు కుంటున్నారు? కాలేజీల యాజమాన్యాలను బెదిరించి, శిక్షణా కేంద్రాలకు ఎందుకు తాళాలేయిస్తున్నారు? ఇవన్నీ చూస్తేనే అర్థ మవుతోంది ఈ ప్రభుత్వం ఎంత దుర్మార్గం గా, అన్యాయంగా చంద్రబాబునాయుడిపై అభాండాలు వేసి, జైలుపాలు చేసిందో. ప్రజలంతా వాస్తవాలు తెలుసుకొని, ఈ నీతిమాలిన ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలి. మా నాయకుడికి ఏ మాత్రం సంబంధంలేని అంశంలో ఆయన్ని అన్యాయంగా ఇరికిం చి, జైలుకు పంపారు కాబట్టే ప్రజలు, ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు స్వచ్ఛందంగా నిరసన వ్యక్తం చేస్తున్నారని అచ్చెన్నాయు డు స్పష్టం చేశారు.

### తప్పు చేయడం చంద్రబాబు డీఎన్ఏ లోనే లేదు: వర్ల రామయ్య

నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభ వం ఉన్న, 14 సంవత్సరాలు ముఖ్య మంత్రిగా పనిచేసిన వ్యక్తిని అన్యాయం గా, కక్ష సాధింపులో భాగంగా జైలుకు పంపారని కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శించారు. టీడీపీ అవి ష్కరించిన వెబ్‌సైట్‌లోని వివరాలు పరిశీలిస్తే చంద్రబాబు ఏ తప్పు చేయ లేదని, ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రే కావాలని కుట్రతో ఆయనపై అభియో గాలు మోపి జైలుకు పంపారని అందరికీ అర్థమవుతుంది. వెబ్ సైట్లోని వివరాలను ప్రతి ఒక్కరూ తెలుసుకొని తెలియని వారికి కూడా తెలియచేయా లని కోరుతున్నాం. తప్పు చేయడం అనేది చంద్రబాబు డీ.ఎన్.ఏ లోనే లేదు. తప్పులు, నేరాలు అన్నీ ఈ ముఖ్యమంత్రి చేసి, ప్రజలకోసం పోరాడే వారిని వేధిస్తూ ఆనందిస్తు న్నాడని వర్ల రామయ్య మండిపడ్డారు.

# పోలీసుల జులుం



(మొదటి పేజీ తరువాయి)

కళాశాలల చుట్టూ పోలీసులను మోహరింపచేశారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై అన్ని వర్గాల్లోనూ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. టీడీపీ కార్యకర్తలు, నాయకులు ఎక్కడికక్కడ నిరసనలకు దిగుతున్నారు. విద్యార్థుల్లో నూ భారీగా మద్దతు లభిస్తోండడంతో వైసీపీ ప్రభుత్వం అక్కసువెళ్లగక్కుతోంది. దీంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో పోలీసులు పలు కాలేజీలపై ఉక్కుపాదం మోపుతున్నారు. విద్యార్థులు చంద్రబాబుకు మద్దతుగా ఆందోళనలు చేపట్టకుండా జగన్మోహన్‌రెడ్డి పలు కుయుక్తులు పన్నుతున్నారు. దీనిలో భాగంగా విజయవాడలో వివిధ కళాశాలలపై పోలీసులు జులుం ప్రదర్శిస్తున్నారు. కళాశాలలను బలవంతంగా ఖాళీ చేయిస్తున్నారు. సిద్ధార్థ ఇంజినీరింగ్, పీవీపీ ఇంజినీరింగ్ కళాశాలల్లోకి శుక్ర వారం పోలీసులు పెద్దఎత్తున వెళ్లారు. తరగతులు జరగకుండా బలవంతంగా కళాశాలలకు పోలీసులు సెలవు ఇప్పించారు. కళాశాలల్లో ఎవ్వరూ ఉండకూడదంటూ విద్యార్థు లను బలవంతంగా పోలీసులు బయ టకు పంపారు. చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ విద్యార్థులు నిరసనకు దిగు తారనే వివిధ కళాశాలలను పోలీసులు ఖాళీ చేయిస్తున్నారు. చంద్రబాబుకు మద్దతుగా నిలవాలని విద్యార్థులు వాట్సాప్‌ల్లో మెసేజ్‌లు పెట్టుకున్నారు. చంద్రబాబుకు మద్దతిచ్చేందుకు స్వచ్ఛం దంగా ముందుకొచ్చారు. హైదరాబాద్ లో ఐటీ ఉద్యోగులు ఆందోళన చేస్తున్న విధంగానే తమ కార్యక్రమాలు ఉండా లని నిర్ణయించుకున్నారు. ఈ విషయం పోలీసుల దృష్టికి వెళ్లడంతో విద్యార్థులు ఆందోళనలకు దిగకుండా ముందస్తు కట్టడి చర్యలు తీసుకున్నారు. దీంతో పోలీసులు కాలేజీలు జరగకుండా అడ్డు కుంటున్నారు. చంద్రబాబుకు మద్దతు తెలుపుతామంటూ స్వచ్ఛందంగా వివిధ కళాశాలల విద్యార్థులు ముందుకొచ్చా రు. విద్యార్థులు ఆందోళనలకు దిగ కుండా పోలీసులు ముందస్తుగా కట్టడి చర్యలు చేపట్టారు. వివిధ కళాశాలల వద్ద పోలీసు బలగాలు భారీగా మోహరించాయి.

### గీతం యూనివర్సిటీ వద్ద..

విశాఖపట్నం: తెదేపా-జనసేన పొత్తు ను స్వాగతిస్తూ... విశాఖలోని గీతం యూనివర్సిటీ వద్ద పోస్టర్లు వెలిశాయి. వీటిని పోలీసులు తొలగించగా జనసేన నాయకులు అడ్డు చెప్పారు. ఈ క్రమం లో తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. తాజా పరిణామాల నేపథ్యంలో యూని వర్సిటీ పరిసరాల్లో పటిష్ట పోలీసు భద్ర తను ఏర్పాటు చేశారు. విద్యార్థుల ఐడీ కార్డులను చెక్‌చేసి లోపలకి పంపుతున్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లో వాస్తవాలు ఇవీ..

# ఎలాంటి అవినీతి జరగలేదు



(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచవ్యాప్తంగా తెలియాలనే అన్ని ఆధారాలతోకూడిన వాస్తవాలను పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలని నిర్ణయించుకున్నాం. apskilldevelopmenttruth.com(ఏపీస్కిల్ డెవలప్‌మెంట్ ట్రూత్ డాట్‌కామ్)అనే వెబ్ సైట్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఏర్పా టుచేయడం వెనకున్న అవశ్యకత మొదలు, మొత్తం ప్రాజెక్ట్ అమలైన తీరు... దానివల్ల లబ్ధిపొందిన వారి వివరాలన్నీ పొందుపరి చాం. 2014 నవంబర్లో సిమెన్స్ సంస్థ నుంచి అప్పటి ప్రభుత్వానికి వచ్చిన ప్రతి పాదన మొదలు,తదనంతరం జరిగిన అన్ని పరిణామాలను వరుసక్రమంలో పూసగుచ్చి నట్టుగా వెబ్‌సైట్లో వివరించాం. స్కిల్ డెవ లప్‌మెంట్ ప్రాజెక్ట్‌ఏపీలో టీడీపీ ప్రభుత్వం అమలు చేయకముందే దేశంలో అనేక రా ష్ట్రాలు అమలుచేశాయి.గుజరాత్‌లో 2014 లో, ఝార్ఖండ్‌లో 2016లో, తమిళనాడు, కర్ణాటకలో 2017లో అమలుచేశారు. ఆయా రాష్ట్రాల్లో ప్రాజెక్ట్ అమలు.. దాని వెనకున్న విధివిధానాలు సహా, ఏపీలో మొత్తం ప్రాజెక్ట్ అమలుతీరుని ఆధారాలతో సహా వెబ్‌సైట్లో వివరించాం. విభజనానం తర ఏపీలో దిక్కుతోచని స్థితిలో ఉన్న రాష్ట్ర యువత భవితకోసం గొప్ప సదుద్దేశంతో చంద్రబాబు చేపట్టిన స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ పనితీరుబాగుందని జగన్‌రెడ్డి ప్రభు త్వం కూడా ప్రశంసించిందని అచ్చెన్నాయు డు తెలిపారు.

ప్రాజెక్ట్ తీసుకొచ్చి, యువతకు ఉపాధి కల్పించింది టీడీపీ అయితే, అంతా తానే చేశానని జగన్‌రెడ్డి ప్రచారం. టీడీపీ ప్రభు త్వంలో సమర్థవంతంగా ప్రాజెక్ట్ అమలు చేసినందుకు వచ్చిన అవార్డుని వైసీపీ ప్రభు త్వం స్వీకరించి,తానేఅంతా చేసినట్టు చెప్పు కుంది.జగన్‌రెడ్డి ఫోటోలతో పత్రికల్లో, ఇత ర ప్రసారమాధ్యమాల్లో ప్రజలకు కనిపిం చేలా భారీగా హోర్డింగులు ఏర్పాటు చేసి, అంతా తామే చేసినట్టు ప్రచారం చేసుకు న్నారు. అయినా దానిపై మేం స్పందించ లేదు..ప్రాజెక్ట్ అమలై యువత బాగుపడితే చాలని సంతోషించాం.స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఏర్పా టైన 6క్లస్టర్లలో దాదాపు 2,17,500మంది యువత శిక్షణ పొం దితే, వారిలో దాదాపు 70వేల మందికి ఉపాధి, ఉద్యోగాలు లభిం చాయి. ఇంకా కొందరి సమాచారం తెలి యాల్సి ఉందని అచ్చెన్నాయుడు అన్నారు.

టీడీపీ ప్రభుత్వంలో స్కిల్ డెవలప్ మెం ట్ ప్రాజెక్ట్ ద్వారా శిక్షణ పొందినవారి వివ రాలు అనంతపురం స్కిల్ డెవలప్ మెంట్ క్లస్టర్లో 37,500మంది, గుంటూరు క్లస్టర్లో 35,500 మంది, విశాఖపట్నం క్లస్టర్లో 34,000 మంది, తూర్పుగోదావరి క్లస్టర్లో 34,000, కృష్ణా జిల్లా క్లస్టర్లో 39,000 మంది, చిత్తూరు క్లస్టర్లో 37,500 మంది యువత శిక్షణ పొందారు. శిక్షణ పొందిన తర్వాత యువతకు అందించిన సర్టిఫికెట్ల వివరాలు కూడా వెబ్‌సైట్లో పొందుపరి చాం. ఈవిధంగా అన్నివాస్తవాలు ప్రజలకు తెలియాలనే వెబ్‌సైట్ ఆవిష్కరించాం. జగ న్మోహన్‌రెడ్డి నియోజకవర్గంలోని ఇడుపుల పాయ ట్రిపుల్ ఐటీ కేంద్రంలో కూడా స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కేంద్రం ఏర్పాటు చేశాం. అక్కడ ఎవరెవరు శిక్షణ పొంది ఉద్యోగాలు పొందారనే వివరాలు కూడా ఉన్నాయని అచ్చెన్నాయుడు తెలిపారు.

వెబ్ సైట్ ఆవిష్కరణ కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు,శాసన మం డలిలో టీడీపీ పక్షనేత యనమల రామ కృష్ణుడు, నేతలు చింతకాయల అయ్యన్న పాత్రుడు, నిమ్మల రామానాయుడు, కొమ్మా రెడ్డి పట్టాభిరామ్, ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, బీద రవిచంద్రయాదవ్, భూమి రెడ్డి రామ్ గోపాల్‌రెడ్డి, పరుచూరి అశోక్ బాబు, తెనాలి శ్రావణ్ కుమార్, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్ట్‌పై కేంద్ర హెూం శాఖకు ఎన్ఎస్‌జీ నివేదిక

అమరావతి: తెదేపా అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టు సహా ఇతర పరిణామాలపై కేంద్ర హెూం శాఖకు ఎన్ఎస్‌జీ నివేదిక అందించింది. సెప్టెంబర్ 8 తేదీ అర్ధరాత్రి నుంచి 10 తేదీ అర్ధరాత్రి 1 గంట వరకు జరిగిన అరెస్టు, ఏసీబీ కోర్టు రిమాండ్,జైల్లో భద్రత తదితర అంశాలను నివేదికలో పేర్కొంది. తొమ్మిదో తేదీ ఉదయం 6 గంటలకు సీఐడీ అరెస్టుతో పాటు ఎన్ఎస్‌జీ రక్షణలో ఉన్న ఆయన్ను రోడ్డు మార్గంలో విజయవాడ తరలింపు అంశాన్ని ప్రస్తావించింది. 10తేదీ తెల్లవారుజాము 3.30గంటల నుంచి సిట్ కార్యాలయం విజయవాడ జీజీహెచ్, ఏసీబీ కోర్టుకు తరలించినట్లు పేర్కొంది. ఆ రోజు మొత్తం భద్రతాపరంగా అంత పటిష్టంగాలేని కోర్టుహాలు వెలుపల ఆయన్ను ఉంచినట్లు పేర్కొంది. అదే రోజు రాత్రి 9.29 నిముషాలకు వర్షంలో రాజమహేంద్రవవరం సెంట్రల్ జైలుకు తరలించారని రిపోర్టులో పేర్కొంది.రాజమహేంద్రవరం సెంట్రల్‌జైల్లో ప్రస్తుతం ఆయన భద్రత ఏమిటన్న విషయాన్ని కూడా ఎన్ఎస్‌జీ ప్రస్తావించింది. జైలు అవరణలోకి వెళ్ళే సమయంలో కొన్ని భద్రతాలోపాలు గుర్తించినట్టు పేర్కొంది. మొత్తం నివేదికను చంద్రబాబు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎన్ఎస్‌సీ సిబ్బంది కేంద్రహెూం శాఖకు,ఎన్ఎస్‌జీ ప్రధానకార్యాలయానికి నివేదిక సమర్పించారు.

### చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై విచారణ 19కి వాయిదా

విజయవాడ: టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలుచేసిన బెయిల్ పిటిషన్ విచారణను విజయవాడలోని ఏసీబీ కోర్టు ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసింది. కౌంటర్ వేయడానికి సీఐడీ న్యాయవాది సమయం కోరడంతో... 19లోగా కౌంటర్ దాఖలు చేయాలని సీఐడీని కోర్టు ఆదేశించింది. హైకోర్టులో క్వాష్ పిటిషన్ పెండింగ్‌లో ఉన్న విషయాన్ని కూడా ఈ సందర్భంగా న్యాయమూర్తి ప్రస్తావించారు. మధ్యంతర బెయిల్ పై విచారణ జరిపితే క్వాష్ పిటిషన్‌పై ప్రభావం పడుతుందని జడ్జి అభిప్రాయపడ్డారు.

### ఆరోపణలు చేశారు.. నిరూపించలేకపోయారు

(మొదటి పేజీ తరువాయి)

అవినీతి జరిగిందని నిరూపించలేకపోయారని లోకేశ్ వెల్లడించారు. చంద్రబాబుకు డబ్బు అందిందని నిరూపించలేకపోయారని తెలిపారు. ఏపీ ప్రభుత్వం కావాలనే చంద్రబాబును తప్పుడు కేసులో ఇరికించిందని అన్నారు. ఎలాంటి కుంభకోణం జరగలేదని నేను నిరూపించగలను అని సవాల్ విసిరారు. అన్ని పత్రాలు చూపించి అవినీతి జరగలేదని నిరూపిస్తా అని స్పష్టం చేశారు. చంద్రబాబుకు గానీ, మాకు గానీ ఎలాంటి డబ్బు అందినట్టు, మా ఖాతాల్లోకి నగదు బదిలీ అయినట్టు సీఐడీ వాళ్ళు ఏమైనా నిరూపించగలిగారా అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో మేం ఎలాంటి తప్పిదానికి పాల్పడలేదని దీన్నిబట్టే అర్థమవుతోందని లోకేశ్ వివరించారు. న్యాయం కొద్దిగా ఆలస్యం కావొచ్చేమో కానీ, చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటికొస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# లోకేశ్‌ను కలిసిన రఘురామ

న్యూఢిల్లీ: ఢిల్లీ పర్యటనలో ఉన్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను వైసీపీ రెబల్ ఎంపీ రఘురామకృష్ణరాజు కలిశారు. ఈ సందర్భంగా తాజా పరిణామాలపై ఇరువురు చర్చించుకున్నారు. తమ భేటీ గురించి రఘురామ ఎక్స్ లో ఆసక్తికరంగా స్పందించారు. లోకేశ్ తో కలిసి చిరునవ్వులు చిందిస్తున్న ఫొటో పంచుకున్న ఆయన... 'సాక్షి' గ్యాంగ్ ఏడవాలి అంటే మేం ఈ మాత్రం నవ్వాలిగా అని పేర్కొన్నారు. ఈ ఫోటోకు సోషల్ మీడియాలో విశేష స్పందన వస్తోంది.



### ఏపీలో దరిద్రపు ప్రభుత్వం ఆరు నెలల్లో పోతుంది

కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను వైసీపీ రెబల్ ఎంపీ రఘురామకృష్ణంరాజు శుక్రవారం కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏపీలో జగన్‌పాలనలో జరుగుతున్న ఘోరాలను వివరించానని, చంద్రబాబును కక్షపూరితంగా ఏ విధంగా జైల్లో పెట్టారో చెప్పానన్నారు. తనకు తెలిసిన వివరాలు రాజ్‌నాథ్ సింగ్‌కు వివరించానన్నారు. సరైన సమయంలో తగిన చర్యలు తీసుకోవాలని కోరానన్నారు. ఏపీలో ఇంటర్నల్ సివిల్ వార్ వచ్చే అవకాశం ఉందని చెప్పానన్నారు. అయితే చంద్రబాబు అంశం ఇప్పటికే కేంద్రం దృష్టికి వచ్చిందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ స్కీమ్‌లో స్కాం క్రియేట్ చేసిన వారిలో ఐపీఎస్ అధికారి సంజయ్, ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి ఉన్నారన్నారు. పొన్నవోలు ప్రభుత్వ న్యాయవాదిగా వ్యవహరించడం లేదని, వైసీపీ కార్యకర్తగా వ్యవహరిస్తున్నారని రఘురామ మండిపడ్డారు. సంజయ్, పొన్నవోలు సుధాకర‌రెడ్డి పోటీపడి మరీ ప్రెస్ మీట్ ఇచ్చారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఏమి లేదని, ఆ ఫైల్ మాయం చేశారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ గుజరాత్‌లో పెట్టారని, మరి మోదీ నిజాయితీని ప్రశ్నిస్తారా అన్నారు. నిధులు విడుదల చేయాలని ఆదేశించిన ప్రేమ్ చంద్రారెడ్డిని ఎందుకు విచారించలేదు. స్కిల్ డెవలప్‌మెంట్ ఫైల్ కొట్టేసింది సునీల్ కుమార్ గ్యాంగేనన్నారు.అదొక అద్భుతమైన స్కీమ్ అని..స్కిల్ డెవలప్‌మెంట్‌కు అవార్డులు వస్తే సీఎం జగన్ ఫోటోలకు ఫోజులు ఇచ్చుకున్నారని ఎద్దేవా చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసు ఏ రకంగా చెల్లదని, అందుకే వాయిదాలు అడుగుతున్నారని, దరిద్రపు ప్రభుత్వం ఆరునెలల్లో పోతుందన్నారు. తెలంగాణలో ఐటీ ఉద్యోగులకు నోటీసులు ఇచ్చినంత మాత్రాన ఏమీ కాదని రఘురామ అన్నారు.

వైసీపీ అంతానికి ఆరంభంమొదలైందని, పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలతో తమవాళ్ళు కొందరు ముందుకు వచ్చారని రఘురామ అన్నారు. టీడీపీ, జనసేన పొత్తు చెడగొట్టాలని కొందరు ప్రయత్నం చేస్తున్నారని, పోలీసులు రాజ్యాంగ పరిధిలో ఉంటే మంచిదని రఘురామ హితవు పలికారు.

# బెంగళూరులో ఐటీ ఉద్యోగుల నిరసన

బెంగళూరు: తెదేపా అధినేత చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ బెంగళూరులో ఐటీ ఉద్యోగులు, ఎన్టీఆర్ ఫోరమ్ సభ్యులు నిరసనకు దిగారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని ఫ్రీడమ్ పార్కులో వారంతా ఆందోళన చేపట్టారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని నినాదాలతో హెూరెత్తించారు. 'సైకో పోవాలి.. సైకిల్ రావాలి', 'వియ్ వాంట్ జస్టిస్' అంటూ నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఐటీ ఉద్యోగులు పాల్గొన్నారు. వర్షంలో తడుస్తూనే ఉద్యోగులు ఆందోళన కొనసాగించారు.






# చంద్రబాబును అరెస్ట్ చేయడమా?

## ఖండించిన మణిపూర్ ఉక్కు మహిళ ఇరోమ్‌చాను షర్మిల

ఇంఫాల్: టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అక్రమఅరెస్టుపై దేశవిదేశాల ప్రముఖులు పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. బాబు లాంటి సీనియర్ నేతను, తెలుగు రాష్ట్రాలను తన విజనరీతో అభివృద్ధి చేసిన నేతను.. జగన్‌ప్రభుత్వం అక్రమంగా కేసులుబనాయించి అరెస్ట్‌చేయడాన్ని సినీ, రాజకీయ ప్రముఖులు.. పలురంగాల పెద్దలు తీవ్రంగా ఖండిస్తున్నారు. తాజాగా..మణిపూర్ ఉక్కుమహిళ ఇరోమ్ చాను షర్మిల ఓ వీడియో రూపంలో స్పందించారు.

చంద్రబాబు దార్శనికత కలిగిన నేత. ప్రజానాయకుడిగా ఎంతో ఖ్యాతిని గడించారు.అలాంటి నేతను అక్రమంగా నిర్బంధించడాన్ని నాతోపాటు ప్రతిఒక్కరూ ఖండించాల్సిందే. దేశంలోని రాజకీయ నేతల అవినీతికి వ్యతిరేకంగా సహేతుకమైన దర్యాప్తు జరిగితే.. ఈడీ అంతవరకూ ఒక్క బీజేపీ నేతపై కూడా నేరం ఎందుకు మోపలేదు.. తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి బాటలువేసిన నేత చంద్రబాబు. ఇదంతా తన రాజకీయ ప్రత్యర్థులను నిర్వీర్యం చేసేందుకు మోదీనే చేయిస్తున్నారని స్పష్టమవుతోంది. ప్రజా నేతలను ఆయన అలా అవినీతి ముద్రవేసి అణిచివేయకూడదు. ఒక్కరిద్దరు కాదు ఎంతోమంది రాజకీయ ఖైదీలుగా ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గుతున్నారు. మోదీ ప్రజాస్వామ్యం, మానవ హక్కులను గౌరవించి వారందరిని విడుదల చేయాలి'అని బాబు సేవలను షర్మిల కొనియాడారు.ఈ వీడియోను టీడీపీ తన అధికారిక ట్విట్టర్‌లో షేర్ చేసింది. ఈ వీడియోను వేలాది మంది చూడగా.. పెద్ద ఎత్తున నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.






## పరాకాష్టకు జగన్ కక్షసాధింపు రాజకీయాలు

# పిచ్చోడి చేతిలో కత్తి, జగన్ రెడ్డి చేతిలో అధికారం ఒకటే



## 'బాబుతో నేను' దీక్షల్లో ఆనందబాబు ఆగ్రహం

కొల్లూరు చైతన్యరథం: టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టుకు నిరసనగా వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న బాబు తో నేను రిలే నిరాహార దీక్షల్లో భాగంగా మూడవరోజు శుక్రవారం మండు కేంద్రం కొల్లూరులో హైస్కూల్ రోడ్‌లోని ఖాళీ స్థలంలో దీక్షలు జరిగాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు, మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు, పార్టీ నాయకులు, ప్రజా సంఘాలు, ప్రజలు భారీ స్థాయిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనంద బాబు మాట్లాడుతూ రాష్ట్రం కోసం, దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసి... ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడిన టీడీపీ అధినేత చంద్రబాబుని ఇన్ని ఇబ్బందులు పెట్టడం చాలా దురదృష్టకరమన్నారు. ప్రజాసంక్షేమం-రాష్ట్ర అభివృద్ధి ఆయనకి రెండు కళ్ళు అన్నారు. నాలుగున్నర దశాబ్దాలుగా సమాజం అనే దేవాలయంలో ప్రజలనే దేవుళ్ళుగా పూజిస్తున్న చంద్రబాబుపై జగన్ రెడ్డి హయాంలో రాజకీయ కక్ష సాధింపులు పరాకాష్టకి చేరాయి. నియంతలా సైకో జగన్ సాగిస్తున్న విధ్వంస పాలనపై ప్రజల్ని చైతన్యవంతులను చేస్తూ.. ఏపీలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం చేపట్టి మహోద్యమంగా మార్చిన చంద్రబాబుపై తప్పుడు కేసులు బనాయించి, అక్రమంగా అరెస్ట్ చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడిచారు. ఫ్యాక్షన్ బుద్ధితో జగన్ తన పైశాచిక ఆనందం కోసం 73 ఏళ్ల వయస్సులో ఉన్న టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పై వేధింపులకు దిగారు. సంబంధం లేని తప్పుడు కేసు పెట్టి దర్యాప్తు పేరుతో విశ్రాంతి కూడా లేకుండా 72 గంటలు నిద్రపోనీయకుండా మానసికంగా, శారీరకంగా వేధించారు. చంద్రబాబుని అంతమొందించేందుకు కూడా వెనుకాడని కుతంత్రాలు సాగిస్తున్నారు. అసలు.. చంద్రబాబు అవినీతి చేశారు అనేందుకు ఆధారాలు లేకుండా కేసులు పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నాడన్నారు. పిచ్చోడి చేతిలో కత్తి, జగన్ రెడ్డి చేతిలో అధికారం ఒకటే అన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంపొందించడమే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు గతంలో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. రెండున్నర లక్షల మందికి శిక్షణ ఇచ్చి, 80వేల మంది యువతకు మెరుగైన ఉద్యోగాలు పొందేలా చర్యలు తీసుకున్నారు. నాలుగున్నర సంవత్సరాలుగా జగన్ రెడ్డి స్కిల్ డెవలప్మెంట్ అనేది లేకుండా చేసి చంద్రబాబుపై కక్ష సాధింపులకు దిగడం దుర్మార్గం. అవినీతి జరిగిందని ఆరోపించే స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలనే గతంలో విశాఖ వేదికగా జరిగిన పెట్టుబడిదారుల సదస్సులో తమ ఆస్తిగా చూపించారు. అంతకు ముందు స్కిల్ డెవలప్మెంట్లో ఏపీ అగ్రస్థానంలో ఉందని, అది తమ ఘనతే అన్నట్లు భారీ ప్రకటనలు గుప్పించుకున్నారు. అప్పుడు అవినీతి కనిపించలేదా. సీమెన్స్ కంపెనీ అసలు ఒప్పందమే చేసుకోలేదంటూ నిస్సిగ్గుగా పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆనంద్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### తగిన బుద్ధి చెబుతాం: ప్రత్తిపాటి

మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌కి చంద్రబాబు మధ్య జరుగుతున్నది ప్రిజనర్‌కి విజనరీకి జరుగుతున్న యుద్ధం అన్నారు. 16 నెలలు జైల్లో ఉండి వచ్చిన క్రిమినల్ జగన్ ముఖ్యమంత్రి అయిన దగ్గర నుంచి చంద్రబాబుని ఎలా జైలుకు పంపాలనే ఆలోచనలోనే ఉన్నాడు. యువత కోసం స్కిల్ డెవలప్మెంట్ ఏర్పాటు చేస్తే దాన్లో అవినీతి జరిగిందని అది చంద్రబాబు నాయుడు చేశాడని సిగ్గులేని ఆరోపణలు చేస్తున్నారు. స్కిల్ డెవలప్మెంట్ లో అవినీతి ఆరోపణలు ఉంటే అప్పట్లో ఆ శాఖ లో నిధులు విడుదల చేసిన అధికారులు, ఇప్పుడు జగన్ మోచేతి నీళ్లు తాగుతున్న అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదు. జగన్ వ్యవస్థలను మేనేజ్ చేసి ఒక పథకం ప్రకారం చంద్రబాబుపై తప్పుడు కేసు పెట్టి అరెస్ట్ చేయించారు. ప్రజల్లో చంద్రబాబుకు వస్తున్న ఆదరణ చూసి జగన్ ఓర్వలేక ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారు. భారతదేశ రాజకీయాల ను శాసించి ప్రపంచ స్థాయిలో గుర్తింపు ఉన్న వ్యక్తి, 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తిని జైలుకు పంపే దాకా జగన్మోహన్ రెడ్డి నిద్రపోలేదు. చంద్రబాబు పై అక్రమ కేసులు పెట్టి జగన్ శునకానందం పొందుతున్నారు. చంద్రబాబు పై కేసు పెట్టటానికి కొండలు తవ్వి ఎలుక తోక మీద వెంట్రుక కూడా పట్టలేక తప్పుడు కేసులు పెట్టారు. చంద్రబాబు మీద కేసులు పెడితే టీడీపీ క్యాడర్ మొత్తం కకావికలం అవుతారని జగన్ భ్రమ పడుతున్నారు. టీడీపీ క్యాడర్ రెట్టించిన ఉత్సాహంతో ముందుకు వెళ్తారే తప్ప వెనుతిరగరని గుర్తించాలి. అధికారులు, పోలీసులు ఎవరి మోచేతి నీళ్లు తాగాల్సిన అవసరం లేదు, మీ ఉద్యోగం మీరు సక్రమంగా చేయండి. అధికారం ఎవరికి శాశ్వతం కాదని గుర్తుపెట్టుకోవాలి. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ఎంతగా దాడులు చేసినా టీడీపీ కార్యకర్తలు రాబోయే రోజుల్లో రెట్టించిన ఉత్సాహంతో ఎన్నికలకు సిద్ధమవుతారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ పతనాన్ని శాసిస్తాం. జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. వైసీపీ ప్రభుత్వం ఇలాగే తప్పుడు కేసులు, దాడులు ఆపని పక్షంలో రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెబుతామని ప్రత్తిపాటి హెచ్చరించారు.



జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని కుతంత్రాలకు పాల్పడినా.. చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకొస్తాడని తెలుగుదేశం పార్టీ నేతలు జగన్ రెడ్డికి సవాల్ చేశారు. తెలుగుదేశం పార్టీ నేతలు చేస్తున్న దీక్షలకు జనసేన, సీపీఐ, సీపీఎం, లోక్‌సత్తా, ఎమ్మార్పీఎస్, జైభీం పార్టీ నాయకులు సంఘీభావం తెలియచేశారు. దీక్షా శిబిరం వద్ద ఏర్పాటు చేసిన 'బాబుతో నేను' బోర్డుపై సంతకాలు చేసి తమ మద్దతు తెలియ జేశారు. చంద్రబాబు జైలు నుంచి త్వరగా బయటకు రావాలని కోరుతూ వేమూరు నియోజకవర్గంలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు.

# చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు అందరం కలిసి పోరాడుదాం




**- చంద్రబాబు అక్రమ అరెస్ట్, రిమాండ్‌ను వ్యతిరేకిస్తూ మూడోవ రోజు బాపులపాడు మండల టీడీపీ ఆధ్వర్యంలో దీక్ష**

**- గన్నవరంలో రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న నందమూరి రామకృష్ణ**

గన్నవరం చైతన్యరథం: చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు అందరం కలిసి పోరాడుదామని నందమూరి రామకృష్ణ పిలుపునిచ్చారు. టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్ట్, రిమాండ్‌ను నిరసిస్తూ కృష్ణా జిల్లా, గన్నవరం నియోజకవర్గ కేంద్రమైన గన్నవరం టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి, యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో శుక్రవారం బాపులపాడు మండల టీడీపీ సమక్షంలో నిర్వహించిన రిలే నిరాహారదీక్ష కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు కుమారులు నందమూరి రామకృష్ణ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దీక్షలో ఉన్నవారికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరాహార దీక్షలు చేస్తున్న ప్రతి ఒక్కరికీ మద్దతు తెలపుతున్నానని చెప్పారు. మరోవైపు ఈ దీక్షలో జనసేన, సీపీఐ, ప్రజా సంఘాలు, సీనియర్ సిటీజన్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్దఎత్తున పాల్గొని చంద్రబాబు అక్రమ అరెస్టుని ఖండిస్తూ సంఘీభావం తెలిపారు. చంద్రబాబుకి మద్దతుగా నాయకులు, ప్రజల నుంచి 'బాబుతో నేను' పేరుతో సంతకాలు ద్వారా అక్రమ అరెస్ట్ పై వారి యొక్క అభిప్రాయాలను సేకరించారు. చంద్రబాబు గారిని తొందరగా విడుదల చేయాలని కోరుతూ, జగన్ సైకో చర్యలపై నినాదాలు చేశారు.

రిలే నిరాహారదీక్షలో టీడీపీ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వీరంకి గురుమూర్తి, బాపులపాడు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్నా, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మరియు నియోజకవర్గ పరిశీలకులు వద్రాణం హరిబాబు, గన్నవరం మండల అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు, ఉంగుటూరు మండల అధ్యక్షులు ఆరుమళ్ల కృష్ణారెడ్డి, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి కల్యాణి, రాష్ట్ర కార్యదర్శి మండవ లక్ష్మీ, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనేరు నాని, టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గూడవల్లి నరసయ్య, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు మేడిపల్లి రమా, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మొదుగుముడి సత్యనారాయణ, తెలుగు మహిళలు వడ్డీల్లి లక్ష్మీ, దేవినేని సులోచన, చిక్కవరపు నాగమణి, మండవ రమ్యకృష్ణ, నెక్కంటి శ్రీదేవి, తంగిరాల మహేశ్వరి, టీడీపీ నాయకులు యార్లగడ్డ సతీష్, బాబూరావు, నితీశ్, నిమ్మకూరి మధు, తంగిరాల శ్రీనివాస్, చంద్రశేఖర్, నాగప్రసాద్, నాగయ్య, అన్వేష్, అబల్యాజ్, లావు వంశీకృష్ణ, కోమర్తి సాయి, బాపులపాడు మండలం నుంచి రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ మండల, గ్రామ నాయకులు, క్లస్టర్ మరియు యూనిట్ ఇంఛార్జీలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ఎంపిటీసిలు, మాజీ ఎంపిటీసిలు, మాజీ జడ్పిటీసిలు, మహిళలు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పెద్దఎత్తున పాల్గొని సంఘీభావం తెలిపారు.



# సంపాదకీయం



# స్కిల్ డెవలప్ మెంట్‌లో ఆధారాలు చూపలేక సిఐడి ఆపసోపాలు

అన్యాయంగా, అక్రమంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుని అరెస్టు చేసిన సైకో మనస్తత్వంపై దేశమంతా చర్చ జరుగుతుంది. నేరస్థులు రాజ పూజ్యాలు అందుకొంటుంటే నీతి మంతులను జైలుకు పంపుతున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు కేసులో చంద్రబాబు అరెస్టును సమర్థించుకునేందుకు సీఐడీ పడరాని పాట్లు పడుతోంది. పదేపదే చేసిన ఆరోపణలు, అబద్ధాలు చెప్పడమే తప్ప వాటికి ఆధారాలేమిటో చూపలేక సిఐడి చీఫ్ వెటకారాలు చెయ్యడం సిగ్గుచేటు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో లబ్ధిదారుడు చంద్రబాబు అని ఆరోపిస్తున్న సిఐడి చీఫ్ ఆ నిధులు ఆయనకు చేరినట్లు ప్రాథమిక ఆధారాలు ఎందుకు చూపలేదని ప్రశ్నిస్తే దర్యాప్తు కొనసాగుతుంది అంటున్నారు.మరి దర్యాప్తు చెయ్యకుండా, ఆధారాలు లేకుండా చంద్రబాబుని నిందితుడిగా ఎలా చేర్చారని అడిగితే మీరు కూడా దర్యాప్తులో చేరతారా? అంటూ వెటకారం చేస్తున్నారు. నిధులు ఎవరికీ అందాయో నిర్ధారణ చెయ్యకుండా చంద్రబాబు అంతిమ లబ్ధి దారుడు అని సిఐడి ఎలా చెబుతారు? నిజంగా ప్రాథమిక ఆధారాలు ఉంటే రిమాండ్ రిపోర్టులో ఎందుకు చేర్చలేదంటే సమాధానం చెప్పరు. రాజకీయ ప్రతీకారంతో చంద్రబాబును ఇరికించారు. నేరాన్ని నిరూపించే ఒక్క ఆధారం చూపలేపోయింది. సిఐడి అన్యాయంగా, అక్రమంగా చంద్రబాబుని అరెస్టు చేసి సైకో మనస్తత్వం మీద దేశమంతా చర్చజరుగుతోంది. ధర్మో రక్షిత రక్షితః అన్న విషయాన్ని ఉద్దేశపూర్వకంగా ఉరితీశారు. రాష్ట్రంలో సిఐడి పోలీసులు అత్యుత్సాహం చూస్తుంటే అధికార పక్షాన్ని సంతృప్తి పరచడానికి వాళ్ళు పని చేస్తున్నట్లుందని ఆ మధ్య హైకోర్టు చివాట్లు పెట్టింది. వ్యక్తిని జైలుకు పంపడమన్నది ప్రత్యేక సందర్భాలలోనే చేయాల్సిన పని, నిర్బంధించాల్సిన అవసరం లేనప్పుడు బెయిల్ మంజూరులో న్యాయస్థానాలు ఉదారంగా వ్యవహరించాలి. ప్రభుత్వ ప్రేరేపిత పక్షపాత అన్యాయమైన అరెస్టుకు దారితీసింది.దానివల్ల నిర్దోషి శిక్ష అనుభవించాల్సి వచ్చింది. అందుకే నేరస్థులు రాజపూజ్యాలు అందుకొంటుంటే,నీతిమంతులు జైలు పాలు అవుతున్నారు. చంద్రబాబుపై అక్రమ కేసులుపెట్టి పైశాచిక ఆనందం పొందుతున్న జగన్మోసకారి మాయోపాయాలను ప్రజలు ముక్తకంఠంతో కండించాలి .

ఆంధ్రప్రదేశ్‌లో సిఐడి వారు చెప్పిన అబద్ధాలు నమ్మక పోవడతో తెలంగాణా వచ్చి హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ పెట్టి అవే అబద్ధాలు చెప్పారు. వారి అబద్ధాలపై మీడియా వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక. నీళ్లు నమలాల్సి వచ్చింది. చంద్రబాబుకు వ్యతిరేకంగా మా వద్ద స్పష్టమైన ఆధారాలేవీ లేవని సీఐడీ చీఫ్ సంజయ్ పరోక్షంగా అంగీకరించారు. అదనపు అడ్వొకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. షెల్ కంపెనీల ద్వారా హవాలా మార్గంలో చంద్రబాబుకు డబ్బులు చేరాయంటు న్నారు. అదెలా జరిగిందని, దానికి ఆధారాలేమిటని ప్రశ్నిస్తే రిమాండ్‌కు పంపించిన దశలో ఇలాంటి ప్రశ్నలు వేస్తే ఎలా? రెండు నెలల తర్వాత చార్జిషీట్ వేసే సమయంలో అడగండి. షెల్ కంపెనీల నుంచి నిధులు ఎవరికి వెళ్లాయి? వాటి ఖాతాలు, తీసుకున్నవారెవరు, క్యాష్ తీసుకొని ఇంటికి వెళ్లిన రోజు, ఇతర ఫోటోలు అన్నీ తెలియాలంటే మరింత విచారణ జరగాలి. ఇందుకు చాలా చాలా సమయం పడుతుందని సిఐడి చీఫ్ సంజయ్ చెప్పారు. రెండు నెలల తర్వాతైనా చెప్పాల్సిందే కదా అదేదో ఇప్పుడే చెప్పండి. ఎలాగూ ప్రెస్‌మీట్ పెట్టారు కదా, చంద్రబాబుకు వ్యతిరేకంగా ఆధారాలు దొరికాయా? అని ప్రశ్నించగా సంజయ్ నవ్వుతూ, రెండు నెలలంటే రెండు నెలలు కాదు. ఎక్స్ నెలలు అనుకోండి అంటూ అసలు విషయాన్ని దాటవేశారు. ఈడీ, జీఎస్టీ విభాగాలు విచారణ జరిపి అంతా చేశాకే సీఐడీ విచారణకు దిగిందని పొన్నవోలు చెప్పగా, సీఐడీ చీఫ్ దానిని తోసిపుచ్చుతూ ఆ సంస్థల విచారణ ఇంకా కొనసాగుతోందని చెప్పడం గమనార్హం. గంటకుపైగా సాగిన ప్రెస్‌మీట్‌లో చంద్రబాబే దోషి అని పదే పదే అబద్ధాలు చెప్పారు. కానీ, అదెలాగో ఒక్క ప్రశ్నకూ బదులివ్వలేకపోయారు. అంతేకాదు విచారణ పూర్తికాకుండా కేసు వాదిస్తున్నఅదనపు అడ్వొకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి విచారణ పూర్తీ కాకుండా విచారణలో అంశాలు మీడియాతో ఎలా మాట్లాడారు.అంతే కాకుండా ప్రభుత్వ ఉద్యోగిగా ప్రజాధనం జీతం తీసుకొంటూ చంద్రబాబుపై రాజకీయ విమర్శలు చెయ్యడం ఏమిటి? చివరికి గంగానది ఎక్కడి పుట్టిందో తెలియని వ్యక్తులు అదనపు అడ్వకెట్ జనరల్‌గా ఉండటానికి అర్హులేనా? అధికారులు అధికారుల్లా కాకుండా రాజకీయ నాయకుల్లా హద్దులు దాటి వ్యవహరిస్తున్నారు.

సిఐడి అధికారి సంజయ్ మొఖంలో తప్పు చేస్తున్నానని, అబద్ధాలు చెబుతున్నాననే భావన స్పష్టంగా కనిపిస్తుంది. అధికారులు ఎంత ఒత్తిడితో తప్పుడు పనులు చేయవలసి వస్తుందో ఆయన మొఖం చూసిన వారికి ఎవరికైనా అర్ధమౌతుంది. రూ.371 కోట్ల ప్రాజెక్టులో రూ.550 కోట్ల స్కామ్ అని,ఒక సారి రూ.130 కోట్లు ఖర్చయింది అంటాడు. రూ.40 జీఎస్టీ అంటాడు. ఈ విలువల నిర్ణయించడానికి ఈయనకున్న అనుభవం ఏమిటి? అధికారం ఏమిటి? ఈ డబ్బులు ఎవరికి చేరాయో తరువాత దర్యాప్తులో చేరుస్తారంట.డబ్బులు ఎంత పోయాయో తెలియదు. ఎవరికి చేరాయో తెలియదు. దేని మీద ఎటువంటి ఆధారాలు లేవు. కానీ రాష్ట్రానికి 45 సంవత్సరాలుగా సేవ చేసిన సీనియర్ రాజయకీయ నాయకుడిని అరెస్ట్ చేసి ప్రజాస్వామ్యాన్ని ఖుని చేశారు. స్కిల్ డెవలప్ ప్రాజెక్ ద్వారా యువతకు స్కిల్ డెవలప్ మెంట్ లో శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగాలను కల్పించి వారి జీవితాలను అనందమయంగా చేయడం కోసం సీమెన్స్ అనే గ్లోబల్ సంస్థకు అనుబంధ సంస్థ అయిన సీమెన్స్ ఇండస్ట్రియల్ సాఫ్ట్‌వేర్ సంస్థతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ రకమైన ఒప్పందం గుజరాత్‌లో ప్రారంభమైంది. అక్కడ సీమెన్స్ సంస్థ తన వ్యాపార సహచరుడు అయిన డిజైన్ టెక్ సంస్థను శిక్షణ ఇచ్చే కార్యక్రమాలకు భాగస్వామిగా తెచ్చింది. అదే షరతులతో అదే ఒప్పందాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కుదుర్చుకుంది. ఇది కాక కర్నాటక, తమిళనాడు, చత్తీస్ గడ్, జార?oడ్ లాంటి 8 రాష్ట్రాలలో ఈ ప్రాజెక్టు అమలులో ఉంది. అన్నిచోట్ల డిజైన్ టెక్ భాగస్వామ్యం 90:10 శాతం నిధులు చేకూర్చడం. సీమెన్స్ సంస్థ ఎక్కడా ఏ రాష్ట్రంలోనూ నగదు పెట్టుబడి పెట్టదు. తమ సాఫ్ట్ వేర్ ను 90 నుండి 95 శాతం డిస్కౌంట్‌తో శిక్షణ ఇచ్చి యువతకు ఉద్యోగాల కల్పనకు దోహదం చేస్తుంది.

రాష్ట్ర ప్రభుత్వం 20 నెలలుగా అనేక సార్లు కోరిన మీదట ఈడి కూడా విచారణ చేపట్టింది. సీమెన్స్ సంస్థ అప్పటి ఎండి సుమన్ బోస్ తో సహా డిజైనా టెక్ సంస్థ అధిపతిని మొత్తం నలుగురిని పి.ఎం.ఎల్.ఎ చట్టం క్రింద అదుపులోకి తీసుకుంది. వారి బెయిల్ పిటీషన్ పై విచారణ జరిపినప్పుడు 2,13,000 మందికి శిక్షణ ఇచ్చినట్లు స్పష్టంగా కనిపిస్తుంటే నిధుల దుర్వినియోగం జరిగినట్లు చెప్పడానికి ఆధారాలు లేవని కోర్టు వ్యాఖ్యానించింది. వారందరిని బెయిల్ ఇచ్చి విడుదల చేసింది. 2018లో కొత్త జిఎస్టీ పద్దతిలోకి పన్నుల వ్యవస్థ మార్పులు జరిగినప్పుడు దేశంలోని అనేక కంపెనీలపై జీఎస్టీ ఎగవేత ఆరోపణలు వచ్చాయి. అందులో భాగంగానే డిజైన్ టెక్ చేసిన కొనుగోళ్ళపై జీఎస్టీ చెల్లించలేదని వారికి, జీఎస్టీ వారికి మధ్య వివాదం నడిచింది. దీనిపై కోర్టుల్లో దావాలు నడుస్తున్నాయి. ఇప్పటివరకు ఏ రకమైన స్పష్టత లేదు. దానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఏమి సంబంధం లేదు. ఏ అధికారుల నుండి 164 తీసుకున్నారో, ఏ అధికారులు చంద్రబాబు పాత్ర గురించి చెప్పారో ప్రజల ముందు ఉంచాలి. ఆనాటి చీఫ్ సెక్రటరీ, ఫైనాన్స్ సెక్రటరీలు నిధులు వద్దన్నా ఇచ్చారని చెబుతున్నారు. పి.వి. రమేష్, సునీతల వాంగ్మూలాలు రికార్డు చేసినట్లు ప్రజల ముందు ఉంచగలరా? అలాగే నిధులు విడుదల చేసిన ప్రేమ్ చంద్రా రెడ్డి, కేంద్ర ప్రభుత్వ సంస్థ (సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్)తో విలువ నిర్ధారణ చేయించి దఫాదఫాలుగా నిధులు విడుదల చేయించారు. ఆయన వాంగ్మూలం తీసుకున్నారా? ఆయన చంద్రబాబు పాత్ర గురించి చెప్పారా.. ప్రజల ముందు వీటిని ఉంచమని డిమాండ్ చేసినా సమాధానం లేదు.

అజయ్ జైన్, రవిచంద్ర, రావత్, ఉదయలక్ష్మి వంటి అధికారులు అందరూ ఈ ప్రాజెక్టు నిర్వహణలో భాగస్వాములుగా ఉన్నారు. వారి వాంగ్మూలాలు ఎందుకు రికార్డు చెయ్యలేదు? అలాగే 2020లో ఎంఓయూ ప్రకారం మొత్తం సాఫ్ట్‌వేర్, పరికరాలు వచ్చాయని నిజ నిర్ధారణ చేసి అభినందన పత్రం ఇచ్చిన అప్పటి స్కిల్ కార్పోరేషన్ ఎండి అర్జా శ్రీకాంత్ గారి వాంగ్మూలాన్ని ప్రజల ముందు ఉంచగలరా? నిజాలను దాచడం ప్రజలను మభ్యపెట్టడం ఎక్కువ కాలం సాధ్యం కాదని సిఐడి చీఫ్ సంజయ్ తెలుసుకోవాలి. అపర్ణ ఐఏఎస్ ఆఫీసర్ గారి భర్త సీమెన్స్‌లో ఉద్యోగి. అతను సీమెన్స్ తరఫున శిక్షణ కార్యక్రమాలను ప్రయవేక్షించేవారు. గుంటూరు జన్మ స్థలం కాబట్టి ఆ భార్య భర్తలు ఇక్కడ పనిచేయడానికి వస్తే వారిని అనేక రకాలుగా హింసలకు గురి చేసారు. స్కిల్ కార్పోరేషన్ లో ఆమె చేసిన ఉద్యోగంకు సంబంధం లేదు. గిరిజన ప్రాంతాలలో యువత శిక్షణకు మాత్రమే అమె పని చేశారు. సీమెన్స్ ప్రాజెక్టులో అవిడకు సంబంధం లేదని రికార్డులు చూపిస్తాయి. మనోజ్ పార్థసాని, పెంద్యాల శ్రీనివాస్ అనే వ్యక్తులు ఈ కేసులు నిందితులని వారు విదేశాలకు పారిపోయారని సంజయ్ పదే,పదే చెబుతున్నారు. నిన్నటి దాకా వారిని ఐటి కేసులు ముద్దాయిలు అన్నారు. ఇప్పుడు ఉన్నట్టుండి స్కిల్ డెవలప్ మెంట్ లో ముద్దాయిలు అంటున్నారు. వ్యక్తిగత పని మీద ఎవరికైనా ఎక్కడికైనా వెళ్ళే హక్కు ఉంది. నోటీసులు ఇవ్వకుండా వక్రభాష్యాలు చెప్పడం మీ స్థాయికి తగని పని. నోటీసులు ఇచ్చి వారు రానప్పుడు అప్పుడు మీరు వ్యాఖ్యానిస్తే అర్థముంటుంది.

రాజకీయ నాయకులు వలే చెలరేగి బురద జల్లడం తగని పని.. ప్రాజెక్టు వ్యయాన్ని పెంచి చూపించారని పదే పదే చెబుతున్నారు. మిగిలిన 7 రాష్ట్రాలకు ఇది వర్తించదా? అప్పటి కార్యదర్శి ప్రేమ చంద్రరెడ్డి గారు సెంట్రల్ ఇనిస్టిట్యూట్ అఫ్ టూల్ డిజైన్ తప్పు అని చెప్పగలిగిన సామర్థ్యం, సాంకేతిక అర్హత మీకు ఉన్నాయా అని ఛాలెంజ్ చేస్తున్నాను. లోకేష్ పాత్రను కూడా విచారిస్తారు అంట. ఇదే కాదు ఫైబర్ నెట్ లోనూ, ఇన్నర్ రింగ్ రోడ్డులోనూ కూడా ఆయన పాత్ర ఉందట. ఆధారాలు లేకుండా అబద్దాలు తెగపడటం ఆంధ్రప్రదేశ్‌లోని కొందరు అధికారులకే చెల్లుతుంది.అధికారులు అధికారుల్లా కాకుండా మీ పరిధిని దాటి వ్యాఖ్యానాలు చేస్తున్నారు. చట్ట ప్రకారం మీరు ఎన్ని విచారణలు చేస్తారో అందరూ చూస్తారు. మీరు పని చేసేది రూ.43 వేల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్న ఒక ముద్దాయి తరఫున మాట్లాడుతున్నారని గుర్తుంచుకుని సిగ్గుపడండి. స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్‌లో వ్యాల్యుయేషన్ చేసింది కేంద్ర ప్రభుత్వ సంస్థ. నిధులు విడుదల చేసింది ప్రేమ్ చంద్రారెడ్డి, జీవోలు ఇచ్చింది అప్పటి చీఫ్ సెక్రటరీ, ఫైనాన్స్ సెక్రటరీలు, అమలును పర్యవేక్షించింది అజయ్ జైన్, రవిచంద్ర, రావత్ మరియు ఉదయ లక్ష్మీలు. అభినందన పత్రం ఇచ్చింది. అర్జా శ్రీకాంత్. అమలు జరుగుతున్నది 8 రాష్ట్రాలలో, ఈ శిక్షణ ప్రారంభమైంది నరేంద్ర మోడీ గారి గుజరాత్ లో. కావునా ఈ వ్యవహారంలో మచ్చలేని చంద్రబాబు బురద జల్లాలి అనుకోవడం సిగ్గుచేటు.మేము చేసిందే చట్టం,మేము చెప్పిందే న్యాయం,మమల్ని ఎవరు ప్రశ్నించరాదు,మా పై విమర్శలు చెయ్యరాదు. కాదంటే నోళ్లు కుట్టేస్తాం, కారాగారాల్లో కుక్కేస్తాం అన్న విధంగా పాలన సాగిస్తున్నవారు ప్రజాస్వామ్య పాలకులు అవుతారా? నేరాన్ని నిరూపించే ఒక్క ఆధారం జగన్ ప్రభుత్వం చూపకుండా చంద్రబాబుని అన్యాయంగా, అక్రమంగా అరెస్టు చేసింది. ఈ పాపానికి జగన్ ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకో బోతుంది.

## చంద్రబాబు భద్రతపై మాట్లాడటానికి మంత్రులు ఎవరు?

**- మండిపడ్డ వంగలపూడి అనిత**



అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు భద్రతపై మంత్రుల వ్యాఖ్యలు, డీజీపీ మౌనం ప్రభుత్వ కుట్రలో భాగమనే అనుమానం కలుగుతోందని తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుకు సరైన భద్రతలేదని, ఆయన ప్రాణాలకు ముప్పు ఉందని బాబు సతీమణి భువనేశ్వరి చెబుతున్నా డీజీపీ నోరెత్తడం లేదని మండిపడ్డారు. చంద్రబాబు భద్రతపై మాట్లాడటానికి మంత్రులు ఎవరు?.. వాళ్లకేం తెలుసని మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. ప్రజాగ్రహం పెల్లుబికి, 70 లక్షల మంది టీడీపీ కార్యకర్తలు రోడ్లపైకి వస్తే ఈ పోలీస్ వ్యవస్థ ఏం చేయగలదని వంగలపూడి అనిత ప్రశ్నించారు. వైసీపీ ఫ్లెక్సీలకు పోలీసులు కాపలా ఉన్నప్పుడే ఎంత దిగజారిపోయారో అర్థమైందన్నారు. 16 నెలలు జైల్లో ఉండివచ్చి, బెయిల్‌పై రాష్ట్రాన్ని పాలిస్తూ, 38 కేసుల్లో ముద్దాయిగా ఉన్న జగన్ రెడ్డి అమూల్ బేబీనా? ఏ తప్పూ చేయని చంద్రబాబు ఆర్థిక ఉగ్రవాదా భారతిరెడ్డికి ఢిల్లీ కోర్టు నోటీసులు పంపితే మంత్రి రోజా సంబరాలు చేయదేం? అని ప్రశ్నించారు. పోలీసులు లేకుండా బయటకు వస్తే మహిళా మంత్రికి టీడీపీ చేపట్టింది బిందో... బొందో బాగా తెలిసేదని అనిత అన్నారు.

## వైసీపీ దురాఘతాలను సమైక్యంగా ఎదుర్కొంటాం

**- టీడీపీతో జత కలిసిన పవన్ కళ్యాణ్‌ని అభినందిస్తున్నాం**

**- మాజీ మంత్రి కొల్లు రవీంద్ర**

మచిలీపట్నం (చైతన్యరథం): పిచ్చోడి చేతిలో రాయిలా ఏపీ పరిస్థితి మారిందని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. శుక్రవారం నాడు మచిలీపట్నంలో టీడీపీ, జనసేన ఉమ్మడి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొల్లు రవీంద్ర, జనసేన జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.." జగన్ కక్ష సాధింపు చర్యలపై రెండు పార్టీల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ దురాఘతాలను సమైక్యంగా ఎదుర్కొంటాం. మాట వినని అధికారులను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బెదిరింపులు, చిత్రహింసలు పెడతారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు అందరూ రోడ్డెక్కారు. టీడీపీతో జత కలిసిన పవన్ కళ్యాణ్‌ని ప్రత్యేకంగా అభినందిస్తున్నాం. పోలీసులను అడ్డం పెట్టుకుని జగన్‌రెడ్డి దురాఘతాలకు పాల్పడుతున్నారు. మైనింగ్, మద్యం పేరుతో రాష్ట్రాన్ని దోచేస్తున్నారు. యువతని నిర్వీర్యం చేసే విధంగా రాష్ట్రంలో గంజాయిని విస్తరించారు. కార్పొరేషన్ నిధులను అటకెక్కించి ఆ వర్గాల యువత, నిరుద్యోగులను సీఎం జగన్ నష్టపరిచారు. అవినీతిని ఎండగడుతుంటే



చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టారు. 144 సెక్షన్ పెట్టి ప్రజా ఉద్యమాన్ని అణచలేరు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో అన్యాయంగా పెట్టిన కేసులను మాఫీ చేస్తాం.ఇదే కేసుల్లో జైలులో పోలీసులు ఉంటారన్న విషయం గుర్తు పెట్టుకోవాలి. టీడీపీ, జనసేన కలయికతో వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేల్లో భయం పట్టుకుంది.త్వరలోనే ఉమ్మడి కార్యాచరణ రూపొందిస్తాం. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు సమైక్యంగా ముందుకు వెళ్తాం" అని వైసీపీ ప్రభుత్వం. సీఎం జగన్‌రెడ్డిపై కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రాష్ట్ర శ్రేయస్సు కోసమే పొత్తులు

ప్రజాస్వామ్యాన్ని హననం చేస్తూ, వ్యక్తి స్వేచ్ఛను హరిస్తూ పౌర హక్కులను జగన్ రెడ్డి కాలరాస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర శ్రేయస్సును కోరి భావసారూప్యం కలిగిన వ్యక్తులు, పార్టీలు ఒక తాటిపైకి రావాల్సిన సమయం ఆసన్నమైందని గుర్తించారు. పొత్తులు ఖరారు కావడంతో రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం మారబోతోంది. రాష్ట్ర శ్రేయస్సు కోసం తెలుగుదేశం, జనసేన పొత్తు అనివార్యమైంది. వైసీపీ అరాచక పాలన, జగన్ రెడ్డి అణిచివేత ధోరణులతో ప్రజలు విసిగిపోయారు. గతంలో పొత్తులపై పరోక్ష సంకేతాలు వచ్చాయే తప్ప స్పష్టత లేదు. జగన్ రెడ్డి కబంధ హస్తాల నుంచి రాష్ట్రానికి విముక్తి కల్పించడమే ఉమ్మడి లక్ష్యంగా తెలుగుదేశం, జనసేన పార్టీలు భావించాయి. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వబోమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ చాలా కాలం నుంచి పదేపదే చెబుతున్నారు. ఆ దిశగా ఉభయులు పావులు కదిపారు. ఇప్పుడు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగానే పవన్ కల్యాణ్, లోకేష్, బాలకృష్ణతో కలిసి రాజమండ్రి సెంట్రల్ జైలులో చంద్రబాబుని కలిశారు. చంద్రబాబుతో చర్చించిన అనంతరం చక్కటి రాజకీయ పరిణితి ప్రదర్శించారు. పవన్ కల్యాణ్, లోకేష్ పొత్తులపై స్పష్టత ఇచ్చారు. దీంతో సరికొత్త రాజకీయ పురేకీకరణకు పునాది పడింది. ఇది రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపవుతుంది. ఎన్నికల వాతావరణం వచ్చేసింది. తెలుగుదేశం, జనసేన కలిసి పనియాలని ప్రజలు కోరుకున్నారు. దానికి తగ్గట్టే అడుగులు ముందుకు పడుతున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఉమ్మడి కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాల్సిన అవసరం ఉంది.

తెలుగుదేశం, జనసేన కలిసి పోటీచేస్తాయనే చర్చ రాష్ట్రవ్యాప్తంగా చాలాకాలం నుంచి జరుగుతోంది. అది ఈనాటికి కార్యరూపం దాల్చింది. ఈ కలయిక రాష్ట్ర ప్రజల్లో ఉన్న అభద్రతాభావం, భయం పోగొట్టి నైతికస్థైర్యం నింపుతుంది. ఈ పరిణామం ప్రజల్లో, ఉభయ పార్టీల శ్రేణుల్లో నూతనోత్సాహం నింపింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని రాష్ట్ర ప్రజలు, రాజకీయ పార్టీలు చాలా కాలంగా ఎదురుచూస్తున్నాయి. ఎన్నికల్లో కలిసి పనిచేయడం కోసం జనసేన అధినేత పవన్ కల్యాణ్ చొరవ చూపారు. తన వంతుగా అనేక సందర్భాల్లో బీజేపీతో సంప్రదింపులు జరిపారు. దీనికోసం రోడ్ మ్యాప్ అడిగారు. పొత్తులపై బీజేపీ అధినాయకత్వాన్ని ఒప్పించే ప్రయత్నం చేశారు. కానీ వాళ్లు సక్రమంగా స్పందించలేదు. బీజేపీ నుంచి సరైన స్పందన రానప్పటికీ ఆయన ఎక్కడా తన వంతు ప్రయత్నం ఆపలేదు. ఇప్పుడు తనే బీజేపీకి రోడ్ మ్యాప్ ఇచ్చారు. ఒకవైపు బీజేపీ కలిసిరావాలని కోరుకుంటూనే మరోవైపు తెలుగుదేశం, జనసేన కలిసి పనిచేస్తాయని స్పష్టం చేశారు. పొత్తులు పెట్టుకోవడానికి జగన్మోహన్ రెడ్డి నిరంకుశ వైఖరే ప్రధాన కారణమని తేల్చిచెప్పారు. పొత్తులు కుదిరితే తమకు అధికారం ఎక్కడ దూరమవుతుందోనని జగన్ రెడ్డి ఆందోళన చెందుతున్నారు. పొత్తులు పాలకపక్షాన్ని అభద్రతాభావంలోకి నెట్టేశాయి. వైసీపీ నేతలకు నిద్రపట్టకుండా చేశాయి. పైకిమాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారే కానీ లోలోపల ఓటమి భయం వెంటాడుతోంది.



మన్నవ సుబ్బారావు

పొత్తులు కుదరకూడదని తమవంతుగా వైసీపీ చేయని ప్రయత్నం లేదు. జనసేనపై, తెలుగుదేశంపై అనేక రూపాల్లో దాడులు చేశారు. దమ్ముంటే సింగిల్‌గా పోటీచేయాలని వైసీపీ నేతలు పలు సందర్భాల్లో సవాళ్లు చేశారు. ప్యాకేజీ స్టార్ అని, మూడు పెళ్లిళ్లు చేసుకున్నారని, దత్తపుత్రుడని సాక్షాత్తూ ముఖ్యమంత్రి అనేక వేదికలపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబును సీఎంను చేయడానికి పవన్ కల్యాణ్ పార్టీని, తమ సామాజికవర్గాన్ని తాకట్టుపెడుతున్నారని తీవ్రమైన ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రిగా పవన్ కల్యాణ్ కాకుండా చంద్రబాబును చేయడం ఏంటని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం, జనసేన విడివిడిగా పోటీచేస్తే ఓట్లు చీలి తమకు లబ్ధిచేకూరుతుందని ఉబలాటపడ్డారు. ఎంత రెచ్చగొట్టినా ఒంటరిగా పోటీచేయకూడదనే దృఢ నిశ్చయంతో ఉన్నారు. పొత్తులు ఆయా రాజకీయ పార్టీల అంతర్గత వ్యవహారం. ఆయా పార్టీల ఇష్టాఇష్టాలపై ఎన్నికల్లో కలిసి పోటీచేస్తారు. పొత్తులేమీ కొత్తకాదు. అన్ని పార్టీలు తమకు నచ్చిన వారితో పొత్తులు పెట్టుకుంటాయి. పొత్తులు నేరమేమీ కాదు.. రాజకీయాల్లో అత్యంత సహజం. ఓటమి భయంతో పొత్తులు విచ్ఛిన్నం చేసేందుకు వైసీపీ ఢిల్లీ నుంచి గల్లీ వరకు పావులు కదిపింది. పొత్తు చెడగొట్టడానికి కేంద్ర బీజేపీ ద్వారా కూడా అనేక ప్రయత్నాలు చేశారు. ఏదేమైనా పవన్ కల్యాణ్ పట్టుదలతో పొత్తును విచ్ఛిన్నం కాకుండా నిలువరించారు. క్షేత్రస్థాయిలో ఉభయ పార్టీల శ్రేణులు మానసికంగా సిద్ధమయ్యారు. ఇది ఓటు బదిలీకి మార్గం సుగమం చేస్తుంది.

జగన్ అధికారంలోకి రావాలని ఒకవైపు బీజేపీ కోరుకుంటోంది. మరోవైపు టీడీపీని బలహీనపరిచేందుకు బీజేపీ వ్యూహ రచన చేస్తున్నట్లుగా అనుమానం ఉంది. పొత్తులపై బీజేపీ రాష్ట్ర, కేంద్ర నాయకత్వాలు వ్యూహాత్మక మౌనం పాటించడం దేనికి సంకేతం? వచ్చే ఎన్నికల నాటికి తెలుగుదేశం బలహీనపడుతుంది.. ఆ స్థానాన్ని బీజేపీ ఆక్రమించుకోవచ్చనే దురాలోచనతో ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. బీజేపీతో పొత్తుకు తెలుగుదేశంలో ఏ ఒక్కరూ సుముఖంగా లేరు. చంద్రబాబు అరెస్ట్, జైలుకు వెళ్లడంలో కేంద్రం పాత్ర కూడా ఉందని టీడీపీ శ్రేణులు అనుమానిస్తున్నాయి. కేంద్రానికి తెలియకుండా ఈ తతంగమంతా జరిగిందా అని సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. వివేకానంద రెడ్డి హత్యకేసులో అవినాష్ రెడ్డి కీలకమైన ముద్దాయి అయినప్పటికీ ఆయనకు కేంద్రం బాసటగా నిలిచింది. జగన్ రెడ్డి అక్రమాస్తుల కేసులు విచారణకు రాకుండా ఈడీ, సీబీఐని కేంద్ర పెద్దలు నియంత్రిస్తున్నాయనే అనుమానం కూడా ఉంది. చంద్రబాబు అరెస్ట్ పట్ల మోడీ, అమిత్ షా స్పందించకపోవడంలో అంతర్యం ఏమిటి? అంటే అక్రమ అరెస్ట్ లను బీజేపీ పరోక్షంగా సమర్థిస్తున్నట్లుగా ఉంది.

బీజేపీ నేతల ప్రకటనలు చూస్తే డబుల్ గేమ్ ఆడుతున్నట్లు ఉంది. రాష్ట్రంలో ఏ పార్టీ గెలిచినా 25 మంది పార్లమెంట్ సభ్యులు కేంద్రంలో తమకే మద్దతిస్తారని బీజేపీ అతివిశ్వాసం ప్రదర్శిస్తోంది. బీజేపీతో పొత్తు పెట్టుకోవడం వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువనే భావన టీడీపీ శ్రేణుల్లో ఉంది. రాష్ట్రానికి కేంద్రం అన్యాయం చేసిందనే కసి రాష్ట్ర ప్రజానీకంలో చాలా బలంగా ఉంది. గత నాలుగేళ్లకు పైగా జగన్ రెడ్డి అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, అధికార దుర్వినియోగానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం సహకరించిందనేది కూడా ఉంది. రాష్ట్ర బీజేపీలో ఒక వర్గం ఇప్పటికీ వైసీపీ ప్రభుత్వ తప్పిదాలను సమర్థిస్తూనే ఉంది. గత నాలుగున్నరేళ్లలో వైసీపీ పుణ్యమాని బీజేపీ రాష్ట్రంలో కొంత లాభపడింది. పొరుగు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో బీజేపీకి జగన్ రెడ్డి ఆర్థిక సహకారం అందించారనే అనుమానాలు కూడా ఉన్నాయి. బీజేపీ సహకారంతో అదానీలకు, అంబానీలకు ఏపీ అడ్డాగా మారింది. రాజధాని లేని రాష్ట్రంగా చేశారని మాట్లాడటం తప్ప చేతల్లో బీజేపీ ఎలాంటి ప్రయత్నం చేయలేదు. అలాగే రుణపరపతిపై ఎలాంటి ఆంక్షలు విధించకుండా ఆంధ్రప్రదేశ్ ను రుణాల ఊబిలో నెట్టేందుకు తమవంతు సహకారాన్ని అందించారు. ఆంధ్రాలో లిక్కర్ స్కామ్ తో పోలిస్తే ఢిల్లీలో లిక్కర్ స్కామ్ చాలా చిన్నది. రూ.42 వేల కోట్ల భారీ కుంభకోణం లిక్కర్ స్కామ్ లో జరిగింది. కానీ దానిపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి దృష్టి పెట్టలేదు. ఢిల్లీ ముఖ్యమంత్రి మొదలు ఉపముఖ్యమంత్రి సహా అనేక మందిపై కేసులు పెట్టారు. ఆంధ్రప్రదేశ్ లో భారీ స్కామ్ లపై స్పందించకపోవడంలో అంతర్యం ఏమిటి? ఇలాంటి ద్వంద్వ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారు. దీనిని బట్టి బీజేపీతో కలవకపోవడమే మంచిదనే ఆలోచనలో ప్రజలు ఉన్నారు. కర్నాటక రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన దానికంటే బీజేపీ ఓటమి పట్ల పార్టీలకతీతంగా రాష్ట్రంలో ఎక్కువమంది సంతోషించారు.

రాష్ట్రంలో అవినీతి విలయతాండవం చేస్తోంది. కనుచూపు మేరలో అభివృద్ధి కనిపించడం లేదు. జగన్ రెడ్డి పగ, ప్రతీకారాలతో రగిలిపోతూ అభివృద్ధిని గాలికి వదిలేశారు. ప్రతిపక్షాలను ఏకం చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది. జగన్ మోడీ దత్తపుత్రుడని స్వయంగా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ చెప్పిన మాటలు గుర్తుచేసుకోవాలి. అందుకే కేంద్రం జగన్ రెడ్డిని వెనకేసుకొస్తోందని అంటున్నారు. తెలుగుదేశం, జనసేన సీట్ల సర్దుబాటు కూడా ఓ కొలిక్కి వచ్చినట్లుగా కనిపిస్తోంది. మరోవైపు బీజేపీ ఎత్తుగడల్లో తెలుగుదేశం, జనసేన పావులుగా మారకుండా జాగ్రత్తగా మసలుకోవాలి. జగన్ రెడ్డిలో ఓటమిభయం మొదైలంది. దీంతో అభద్రతాభావానికి లోనవుతున్నారు. మారిన రాజకీయ పరిస్థితులకు ఇవన్నీ అద్దం పడుతున్నాయి. ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. జగన్ రెడ్డిని, వైసీపీని బంగాళాఖాతంలో కలపడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాల్సిన బాధ్యత తెలుగుదేశం, జనసేనపై ఉంది. సీట్ల సర్దుబాటులో కానీ, ఓట్ల బదిలీల్లో కానీ ఎలాంటి పొరపొచ్చాలకు తావులేకుండా చూడాలి. లేకపోతే అరాచక, అభివృద్ధి నిరోధక శక్తులకు అవకాశం కల్పించనవారవుతారు. ప్రజల ఆకాంక్షలు నెరవేరే విధంగా తెలుగుదేశం, జనసేన సమాయత్తం కావాలి. వారి మనోభావాలకు అనుగుణంగా నడుచుకుని వైసీపీ దుష్టపాలనకు చరమగీతం పాడాలి.

## భువనేశ్వరి ములాఖత్‌ను నిరాకరించడం అప్రజాస్వామికం

**- మండిపడ్డ ఆనందబాబు**



వేమూరు చైతన్యరథం: జైలులో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిని కలిసేందుకు ఆయన సతీమణి భువనేశ్వరి చేసుకున్న ములాఖాత్ అభ్యర్థనను రాజమహేంద్ర వరం జైలు అధికారులు నిరాకరించడం అప్రజాస్వామికమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు మండిపడ్డారు. ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టినట్టు వైసీపీ నేతలకు కూడా తెలుసన్నారు. చంద్రబాబుపై అక్రమ కేసులను అన్ని వర్గాల మేధావులు ఖండిస్తున్నారని అన్నారు. జగన్‌కు అంటుకున్న అవినీతి మరక చంద్రబాబుకు అంటించాలని చూస్తున్నారన్నారు. జగన్.. సైకో, పిచ్చోడు, పాలనకు పనికిరారు అంటూ వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబును ఎన్ని రోజులు నిర్బంధించినా చివరకు కడిగిన ముత్యం లాగా బయటికి వస్తారన్నారు. గతంలో జగన్ జైల్లో ఉన్నప్పుడు రాజభోగాలు అనుభవించారని తెలిపారు. చంద్రబాబు భద్రతపై ప్రజలందరూ ఆందోళనలో ఉన్నారన్నారు. చంద్రబాబుకు ఏమన్నా అయితే జగన్‌కు పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ రాష్ట్రం కోసం ఆలోచించి ముందుకు వచ్చారన్నారు. పిచ్చోడు జగన్‌ను తరిమి తరిమి కొట్టే రోజులు దగ్గర పడ్డాయని నక్కా ఆనందబాబు స్పష్టం చేశారు.

### జంపని మసీదులో దువా..

అక్రమంగా అరెస్టయిన టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు త్వరగా విడుదల కావాలని కోరుతూ వేమూరు మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం జంపని గ్రామంలో టీడీపీ ముస్లిం పెద్దలు దువా కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబుకు తోడుగా మేము సైతం అంటూ స్థానిక మసీదులో దువా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయ బాబు, పార్టీ నాయకులు కొడాలి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

## ధైర్యంగా పోరాడండి.. అండగా నేనుంటా..

**- తెలుగు మహిళలకు హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ భరోసా..**

**- మౌన దీక్ష చేస్తున్న మహిళకు ఫోన్ ద్వారా సంఘీ భావం తెలిపిన బాలయ్య..**



నెల్లూరు (చైతన్యరథం): వైసీపీ అరాచక పాలన ఎక్కువ రోజులు సాగదు.. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసినపుడే వైసీపీకి కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది.. మహిళలు అందరూ ఇంటింటికి వెళ్లి మ్యానిఫెస్టోను వివరించండి అంటూ హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ మహిళా నేతలకు పిలుపునిచ్చారు.. పార్టీ ఆఫీస్‌లో మౌన దీక్ష చేస్తున్న విషయం టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ద్వారా తెలుసుకున్న ఆయన.. ఫోన్ ద్వారా దానికి సంఘీబావం తెలిపారు.. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారని రాష్ట్ర ప్రజలకు అర్థం అయిందన్నారు.. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించామని ఆయన అన్నారు.. అక్కడ శిక్షణ పొందిన వారే హైద్రాబాద్ లో ఐటీ రంగంలో రాణిస్తూ ఉన్నారని బాలయ్య అన్నారు. వైసీపీ గూండాలకి భయపడాల్సిన అవసరం లేదన్నారు.. అందరికీ అండగా ఉంటానని ఆయన అన్నారు. సిటీలో ఎవరికి యే అపద వచ్చినా కోటంరెడ్డి మీకు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఆరు నెలల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని.. బాలకృష్ణ ధీమా వ్యక్తం చేశారు. అనంతరం కోటంరెడ్డి తో మాట్లాడిన ఆయన.. క్యాడర్ కి అండగా ఉండాలన్నారు.

## చంద్రబాబు విడుదల కావాలంటూ దుర్గమ్మకు సారె

- బెజవాడలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బ్రాహ్మణ సాధికార సమితి



విజయవాడ (చైతన్యరథం): చంద్రబాబుపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసు నుంచి ఆయన కడిగిన ముత్యంలా సురక్షితంగా బయటకు రావాలని కోరుతూ శుక్రవారం బెజవాడ కనకదుర్గమ్మకు టీడీపీ రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి, రాష్ట్ర అంగన్ వాడి ద్వాక్రా సాధికార సమితి, తెలుగు మహిళా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో సారె సమర్పించారు. అనంతరం చంద్రబాబు విడుదల కావాలంటూ కాలినడకన దుర్గమ్మ కొండకు చేరుకున్న వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని లేదంటే ప్రజలు తిరగబడే రోజు దగ్గరలోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్, కమిటీ సభ్యులు ఈమని సూర్యనారాయణ, గార్లపాటి విజయకుమార్, అంగన్వాడీ ద్వాక్రా సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షురాలు అచంట సునీత, ప్రధాన కార్యదర్శి ఇంటిమాల ప్రవీణ, తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ అషా, ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటీ ఉష తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలన విధ్వంసంతోనే మొదలైంది

- ఇప్పుడు చంద్రబాబు అరెస్టు వరకు వెళ్లారు
మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం



రాప్తాడు (చైతన్యరథం) : జగన్ పాలన విధ్వంసంతోనే మొదలైందని అది ఇప్పుడు చంద్రబాబు అరెస్ట్ వరకు వెళ్లిందని ఇక ఆయన పతనాన్ని ఎవరు ఆపలేరని మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి అన్నారు. రాప్తాడు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చేపట్టినటువంటి బాబుతోనే నేను కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీతతో పాటు ఇతర ముఖ్య నాయకులు అంతా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ నిరసనకు జనసేన, సిపిఐ, ఎంఆర్పీఎస్, న్యాయవాదులు, కులసంఘాల నాయకులు తమ మద్దతు పలికారు. క్రిస్టియన్ సోదరులు ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరాసు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ వైఖరి మొదటి నుంచి ఇలానే ఉందని 16 నెలలు జైల్లో ఉన్నారని అందుకే చంద్రబాబును కూడా జైలుకు పంపారన్నారు. జైలు నుంచి బయటికి వచ్చాక జగన్ ఏదో ఊహించుకొని అధికారంలోకి వస్తానని భ్రమలు పడ్డారని కానీ ఆ తర్వాత చంద్రబాబు అధికారంలోకి వచ్చారన్నారు. ప్రజలు తనను ఓడించారన్న కక్షతో ఇప్పుడు వారిని అన్ని రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారన్నారు.

**మొరిగే ప్రతి కుక్కకు భవిష్యత్తులో సమాధానం చెప్తాం.. సునీత**

టీడీపీ అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయించిన తర్వాత కొంతమంది సంబరాలు చేసుకున్నారని ఇప్పుడు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఇలా మొరిగే ప్రతి కుక్కకు సమాధానం చెప్పే రోజు వస్తుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. చంద్రబాబు అరెస్టు తర్వాత ఎంతోమంది ఆవేదనతో చనిపోతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో కూడా వైసిపి నాయకులు పైశాచిక ఆనందం పొందుతున్నారు. టిడిపి శ్రేణులు ఎక్కడికక్కడ నిరసనలకు దిగుతుంటే పోలీసులు అణిచివేత ధోరణిలో పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో టీడీపీ నాయకులకు ఒక నిబంధన వైసీపీ నాయకులకు మరొక నిబంధన ఉంటుందా అని నిలదీశారు. 74 ఏళ్ల చంద్రబాబును జైలులో పెట్టడమే కాకుండా ఆయనకు అక్కడ తీవ్ర అసౌకర్యాలకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. సరైన సౌకర్యాలు కల్పించకుండా రాత్రివేళల్లో నిద్ర లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు జైలు అధికారులను కూడా బదిలీ చేయడం వంటి సంఘటనలు చూస్తే ఆయన భద్రతపై తమకు ఆందోళనగా ఉందని సునీత అన్నారు.

# చంద్రబాబు అరెస్టు న్యాయ సూత్రాలకు విరుద్ధం

- చంద్రబాబుకి జైల్లో ప్రత్యేక వసతులు కల్పించాలని కోర్టు ఆదేశించినా అరాకొరా వసతులు కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.
- వైసీపీ పెట్టిన అక్రమ కేసుల నుండి చంద్రబాబుకి విముక్తి కల్పించాలని కోరుతూ కోవూరు శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు
- నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి

నెల్లూరు (చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడుకి వైసీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు నుండి విముక్తి కల్పించాలి కోరుతూ తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో కోవూరు శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నారా చంద్రబాబు నాయుడుని వైసిపి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టీ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా అరెస్టు చేసి జైల్లో పెట్టింది. దేశంలోనే సీనియర్ నాయకులు రాష్ట్రానికి 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన నారా చంద్ర బాబు నాయుడుకి జైల్లో ప్రత్యేక వసతులు కల్పించాలని కోర్టు ఆదేశించినా రాష్ట్ర ప్రభుత్వం అరాకొర వసతులే కల్పిస్తుంది. చంద్రబాబు అక్రమ అరెస్టును దేశ వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా అందరూ ఖండించడం తో పాటు అనేక రాష్ట్రాల్లో ఐ టీ ఉద్యోగులు పెద్ద ఎత్తున రోడ్డు మీదకు వచ్చి ఆందోళనలు చేస్తున్నారంటే చంద్రబాబు నిజాయితీ ఎమిటో అర్థమవుతుంది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకి వైసీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు నుండి విముక్తి కల్పించాలని



కోరుతూ కోవూరు శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమములో తెలుగుదేశం పార్టీ నాయకులు పంతంగి రామారావు జోన్నాదుల రవికుమార్, వెలగపూడి శ్రీనివాసులు, కుంకాల జనార్దన్, బుదవరపు శివకుమార్, ఇంటురు విజయ్ ఇందుపూరు మురళికృష్ణ రెడ్డి, సోమా గోపాల, కుంక్యంటి గోపాల్,మరుబోయిన వెంకటేశ్వర్లు, నిరంజన్ రెడ్డి, రాజ్యం హరెంద్ర,గుంజి శ్రీహరి,వాహిద్,పుల్లురు మదన్ మోహన్, పడవల శ్రీనివాసులు, తాళ్ళపాక లక్ష్మయ్య, పసుపులేటి శీనయ్య, సప్పారం వెంకటేశ్వర్లు, ఉక్కెం మల్ఫీ, చల్లా మురళి,వెమయ్య, సొనగిరి బాబు, సాలపక్షి వినయ్, పూల యశ్వంత్, పట్నం మునిరాజ,కాకి భగవాన్, వల్లేపు సురేష్, అంజిగంటి రమణయ్య, చల్లా సూర్య, మస్తాన్,పి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండా అరెస్టు చేయడం న్యాయ విరుద్ధం : సీనియర్ న్యాయవాదులు

- కోర్టు ఎదురుగా నిరసన కార్యక్రమం చేపట్టిన బార్ అసోసియేషన్ న్యాయవాదులు

నరసరావుపేట (చైతన్యరథం): బార్ అసోసియేషన్ న్యాయవాదులు మరియు టీడీపీ లీగల్ సెల్ టీమ్ ఆధ్వర్యంలో టీడీపీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ కోర్ట్ ఎదురుగా నిరసన తెలియజేశారు. సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ చంద్ర బాబుని అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపటం దుర్మార్గమని, ఎఫ్ఐఆర్‌లో పేరు నమోదు కాకుండా అరెస్ట్ చేయటం న్యాయ విరుద్ధం అని, రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ యంత్రాంగాన్ని ఇష్టానుసారంగా ఉపయోగించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని సీనియర్ న్యాయవాదులు ఖండించారు. చంద్రబాబుని విడుదల చేసే వరకు నిరసన తెలియ జేస్తాము అని టిడిపి లీగల్ టీమ్ అన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు మెదరి మెట్ల నాగేశ్వరరావు, పల్నాడు జిల్లా టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షులు చంద్ర అంజనేయులు, జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ అలీబాష నరసరావుపేట నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు చెన్నుపాటీ నాగేశ్వరరావు, నియోజకవర్గ లీగల్ సెల్



ప్రధాన కార్యదర్శి సీతారామంజనేయులు జిల్లా మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయశ్రీ జిల్లా అంగనివాడి అధ్యక్షులు రాధిక జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీలు అబ్బూరి ఏడుకొండలు, కృపానందం పాశం కోటినాగయ్య నియోజకవర్గ లీగల్ సెల్ కోశాధికారి చక్రపాణి శ్రీ రామినేని ప్రసాద్ సీనియర్ న్యాయవాదులు చెరుకూరి జయ ప్రతాప్ ఆరోగ్యం చౌదరి ముత్తవరపు శ్రీనివాస రావు షేక్ సలీమ్ జి. కన్నారావు సాంబశివరావు, చంద్ర రాజేశ్వరరావు షేక్ మీరా వలి, సురేష్ ,జ్యోతి, మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# వైసీపీ నుండి టీడీపీలోకి చేరిన 200 మంది యువత

- పార్టీ కండవాలు కప్పి ఆహ్వానించిన బొండా ఉమామహేశ్వరరావు, కేశినేని శివనాథ్ (చిన్ని)




విజయవాడ (చైతన్యరథం) : మొగల్రాజపురంలోని టిడిపి పోలిట్ బ్యూరోసభ్యులు, సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ఇంటి వద్ద వైయస్సార్సీపీ పార్టీకి చెందిన బంధ సూర్య కుమార్, బంగారపు సతీష్, వినుకొండ చంటి మరియు నక్క బాలయాదవ్‌ల ఆధ్వర్యంలో యువత సుమారు 200 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహే శ్వరరావు, కేశినేని ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్ట్ కేశినేని శివనాథ్ (చిన్ని) హాజరయ్యి వారిని కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగినది. అనంతరం బొండా ఉమా మాట్లాడుతూ.. యువతకు విద్య, ఉపాధి అవకాశాలు ప్రపంచ వ్యాప్తంగా కల్పించినటువంటి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్ర బాబునాయుడుని అక్రమ నిర్బంధానికి వ్యతిరేకంగా ప్రజలు, మేధావులు, విద్యార్థులు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ వైపు ఆకర్షితులు అవుతున్నారని ఇందులో భాగంగా సుమారు వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన 200 మంది యువకులు టీడీపీలో చేరారని, ఇక ముందు కూడా ఈ చేరికలు పెద్ద ఎత్తున ఉంటాయని తెలిపారు. అనాడు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో యువతకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా వారి నైపుణ్యాన్ని అభివృద్ధి చేసి దేశ, విదేశాలలో అనేక అనేక ఉపాధి అవకాశాలు కల్పించినటువంటి నారా చంద్ర బాబునాయుడుని స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్టు చేయటం యువత జీర్ణించు కోలేక పోతుంది అని తెలిపారు. సంక్షోభాలు అక్రమ కేసులు తెలుగుదేశం పార్టీకి కొత్త కాదని ప్రజల అండ, కార్యకర్తల బలం ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీ కోటను ఎవరు బద్దలు కొట్టలేరని తెలిపారు.

ఈ సైకో ముఖ్యమంత్రిని దించ వలసిన అవసరం ఉందని ప్రజలు, ప్రతిపక్షాలు మేధావులు, విద్యార్థులు కలిసి కట్టుగా పనిచేయాలని పార్టీలకు అతీతంగా చంద్రబాబు నాయుడుకి మద్దతు ఇవ్వ టం చూస్తుంటే ఈ ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందని తెలిపారు.

కేశినేని ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టి కేశినేని శివనాద్ (చిన్ని) మాట్లాడుతూ.. తాను అనేక దేశాలలో పర్యటించినప్పుడు ముఖ్యముగా సాంకేతిక నిపుణులు అయిన విద్యార్థులు, ఉద్యోగులు తాము ఈ స్థాయికి చేరటానికి తెలుగుదేశం ప్రభుత్వమే కారణమని, చంద్రబాబు నాయుడు విధానాలతోనే తాము ఇంత ఉన్నత స్థితికి ఎదిగామని చెబుతారని అందుకని నారా చంద్ర బాబునాయుడు అక్రమ అరెస్టు తర్వాత దేశ విదేశాలలో ఎప్పుడూ రాని విధముగా ఐటీ ఉద్యోగులు రోడ్డుమీదకు వస్తున్నారని ఇది చూచి అయినా ప్రభుత్వం సిగ్గుపడాలని తెలిపారు. ముందుచూపుతో టీడీపీలోకి చేరిన యువతకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు త్వరలో కడిగిన ముత్యమ వలే బయటకు వస్తారని ఆశాభావం వెలిబుచ్చారు..

ఈ కార్యక్రమంలో.. టీఎస్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘు రామరాజు, పరుచూరి ప్రసాద్, ఎరుబోతు రమణారావు,ఘంటా కృష్ణమోహన్, పుల్లగుర సాయి చరణ్,దాసరి కనకరావు, అకుల సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# నారా తోడు... మీ వెంటే మేమూ... దీక్షాగ్రహం





చిలకలూరిపేటలో జాతీయ రహదారిపై బైఠాయించిన దివ్యాంగులు



గుడివాడలో వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో నిరసన



గుంటూరు తూర్పు నియోజకవర్గంలో నసీర్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష



పెనమలూరులో తెలుగు మహిళ ఆందోళన




విజయవాడల పశ్చిమ నియోజకవర్గంలో శ్రేణుల నిరసన



ఉయ్యూరులో వై.వీ.బీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



మచిలీపట్నంలో కొల్లు, కొనకళ్ల నారాయణరావుల రిలే దీక్ష



మంగళగిరిలో టీడీపీ దీక్షకు జనసేన సంఘీభావం



పామర్రులోని మసీద్ లో ప్రార్థనలు చేస్తున్న వర్ల కుమార్ రాజా




గోపాలపురంలో మాజీ మంత్రి జవహర్




చీరాలలో రిలే నిరాహార దీక్షలో పంచుమర్తి అనురాధ




కందుకూరులో ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో



చీరాలలో నిరసన చేపట్టిన కొండయ్యను అరెస్టు చేస్తున్న పోలీసులు



కొయ్యలగూడెంలో సంతకాలు చేస్తున్న విద్యార్థులు



వినుకొండలో జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో

# నారా తోడు... మీ వెంటే మేమూ... దీక్షాగ్రహం

చైతన్యరథం


శ్రీశైలంలో మైనార్టీ కార్యకర్తల ప్రత్యేక ప్రార్థనలు


కదిరిలో కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో దీక్ష


జంపనిలోని మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న మాజీ మంత్రి నక్కా ఆనందబాబు



ఆళ్లగడ్డలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన టీడీపీ శ్రేణులు


ద్వారకా తిరుమలలో నిరసన ర్యాలీ చేపట్టిన మద్దిపాటి


రాయచోటిలో రమేష్‌రెడ్డికి వైద్య పరీక్షలు చేసున్న వైద్యులు


పెడనలో కాగిత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో రిలే దీక్ష



జమ్మలమడుగులో మూడో రోజు శ్రేణుల రిలే నిరాహార దీక్ష



పొన్నూరు మండలంలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన కార్యకర్తలు


పొన్నూరులో మూడో రోజు నరేంద్ర రిలే నిరాహార దీక్ష



ప్రొద్దుటూరులో టీడీపీ శ్రేణుల రిలేనిరాహార దీక్ష


రాజోలు మసీద్ లో గొల్లపల్లి ప్రత్యేక ప్రార్థనలు



నిడదవోలులో టీడీపీ నేతల రిలే నిరాహార దీక్ష



కొత్తపేట నియోజకవర్గంలోని రావులపాలెంలో రిలే దీక్ష


పులివెందుల వెంపల్లిలో బీటెక్ రవి ఆధ్వర్యంలో రిలే దీక్ష

# నారా తోడు... మీ వెంటే మేమూ... దీక్షాగ్రహం




కమలాపురంలో శ్రేణుల రిలే నిరాహార దీక్ష


బాబుతో నేను అంటూ నగిరిలో సంతకాలు చేస్తున్న ప్రజలు


నందిగామలో దీక్ష చేపట్టిన వారికి సంఘీభావం తెలుపుతున్న మాజీ మంత్రి నెట్టెం రఘురామ్


నరసరావుపేట రావిపాడులో శ్రేణుల రిలేనిరాహార దీక్ష


మైలవరంలో దేవినేని ఉమా ఆధ్వర్యంలోని నిరసన


రేపల్లిలో చంద్రబాబుకు మద్దతుగా బార్ అసోసియేషన్ సభ్యులు


పుట్టపర్తిలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పల్లె


విశాఖలో మైనార్టీ కార్యకర్తల దువా


కావలి మసీదులో టీడీపీ శ్రేణుల ప్రార్థనలు


కొవ్వూరు మసీదులో ప్రార్థనలు


గంగాధర్ నెల్లూరులో ఆందోళన చేపట్టిన శ్రేణులు


వెంకటగిరిలో శ్రేణుల నిరాహార దీక్ష


కాకినాడలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న వనమాడి కొండబాబు


బాబుతో నేను అంటూ సంతకం చేస్తున్న గద్దె


సత్తెనపల్లిలో ప్రార్థనలు నిర్వహిస్తున్న కన్నా లక్ష్మీనారాయణ

చైతన్యరథం

# నారా తోడు... మీ వెంటే మేమూ... దీక్షాగ్రహం



మేడికొండూరులో తెనాలి శ్రావణ్ ప్రార్థనలు



విజయవాడలో ప్రార్థనలు నిర్వహిస్తున్న ఎమ్.ఏ షరీఫ్



చీమకుర్తిలో టీడీపీ శ్రేణుల ఆందోళన



బనగానపల్లెలో బిసి. ఇందిరా ఆందోళన



కోనసీమలో టీడీపీ ప్రచారం



నందికొట్కూరులో టీడీపీ శ్రేణుల నిరసన దీక్ష



మార్కాపురంలో మైనార్టీ నేతల ప్రార్థనలు



తుర్లపాడులో నిమ్మరసం తీసుకుంటున్న శ్రేణులు



నర్సీపట్నంలో రిలే దీక్ష చేపట్టిన చింతకాయల విజయ్



నరసరావుపేట కోర్టు వద్ద లాయర్ల ఆందోళన



తెనాలిలో సంతకం చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్



కురుపాంలో టీడీపీ శ్రేణుల ఆందోళన



దర్శిలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టిన మైనార్టీ సోదరులు



శ్రీకాకుళంలో ప్రార్థనలు



కడపలో టీడీపీ నేతల రిలే నిరాహార దీక్ష

# ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేతగా మోదీ

ఢిల్లీ : ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుల జాబితాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధిపత్యం చాలా కాలంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. తాజాగా ప్రపంచ ఆమోదం రేటింగ్‌లో అత్యధికంగా 76 శాతంతో భారత ప్రధాని మోదీ అగ్రస్థానంలో నిలిచారు. మార్నింగ్ కన్సల్ట్ అనే సంస్థ నిర్వహించిన సర్వేలో ఈ గణాంకాలు వెలువడ్డాయి. మార్నింగ్ కన్సల్ట్ చేసిన సర్వే ప్రకారం.. ప్రధాని నరేంద్ర మోదీ 76 శాతం ఆమోదం రేటింగ్‌తో ప్రపంచంలోని అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుల జాబితాలో మళ్లీ అగ్రస్థానంలో నిలిచారు.



పాపులారిటీ లిస్ట్‌లో ముగ్గురు గ్లోబల్ లీడర్‌లు మాత్రమే 50 శాతం రేటింగ్‌ను పొందారు. పీఎం మోదీ 76 శాతం రేటింగ్‌తో అగ్రస్థానంలో ఉండగా, స్విట్జర్లాండ్‌కు చెందిన అలైన్ బెర్సెట్ 64 శాతంతో రెండో స్థానంలో, మెక్సికోకు చెందిన ఆండ్రెస్ మాన్యుయెల్ లోపెజ్ ఒబ్రాడోర్ 61 శాతంతో మూడో స్థానంలో ఉన్నారు. అయితే జూన్ 2023 నాటి రేటింగ్‌లో ఒక శాతం క్షీణత ఉంది.

బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డ సిల్వా 49 శాతంతో ఆరో స్థానంలో, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ 48 శాతంతో, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని 42 శాతంతో ఆరో స్థానంలో ఉన్నారు. అమెరికా అధ్యక్షుడు జో బిడెన్‌కు 40 శాతం, స్పెయిన్ అధ్యక్షుడు పెడ్రో శాంచెజ్‌కు 39 శాతం, ఐర్లాండ్‌కు చెందిన లియో వరద్‌కర్‌కు 38 శాతం, కెనడాకు చెందిన జస్టిన్ ట్రూడోకు 37 శాతం, బెల్జియంకు చెందిన అలెగ్జాండర్ డి క్రూకు 34 శాతం, పోలాండ్‌కు చెందిన మాటియుస్జ్ మొరావికీ, స్వీడన్‌కు చెందిన అకా 32 శాతం పొందారు. నార్వేకు చెందిన జోనాస్ గార్ స్టోర్, యూకే ప్రధాని రిషి సునక్, ఆస్ట్రియాకు చెందిన కార్ల్ నెహమ్మర్‌లు 27 శాతం రేటింగ్‌ను పొందారు. జర్మనీకి చెందిన ఓలాఫ్ స్కోల్జ్, జపాన్‌కు చెందిన ఫ్యూమియో కిషిడా 25-25 శాతం రేటింగ్‌ను పొందారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, నెదర్లాండ్స్‌కు చెందిన మార్క్ రుట్టే 24-24 శాతం రేటింగ్‌ను పొందారు. చెక్ రిపబ్లిక్‌కు చెందిన పీటర్ ఫియాలా మరియు దక్షిణ కొరియాకు చెందిన యున్-సియోక్-యోల్ 20-20 శాతం రేటింగ్‌ను పొందారు.

మార్నింగ్ కన్సల్ట్ ఆగస్టు 2019 నుండి గ్లోబల్ లీడర్‌షిప్ అప్రూవల్ ప్రాజెక్ట్‌పై పని చేస్తోంది. అప్పటి నుంచి ఈ సంస్థ అప్రూవల్ రేటింగ్‌లను నిరంతరం సేకరిస్తూనే ఉంది. సర్వే ప్రకారం, ప్రధాని నరేంద్ర మోడీ 2019 నుండి తన అగ్ర స్థానాన్ని నిరంతరం కొనసాగిస్తున్నాడు. మోడీ స్థిరంగా 71% కంటే ఎక్కువ ఆమోదం రేటింగ్‌ను కొనసాగించారు. 2022 నుండి ప్రధాని ఆమోదం రేటింగ్ 75% కంటే ఎక్కువగా ఉంది.

## నిర్మాణంలో ఉన్న లిఫ్ట్ కూలి నలుగురు మృతి



నోయిడా : ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం గ్రేటర్ నోయిడాలో ఇవాళ విషాద ఘటన జరిగింది. ఓ బహుళ అంతస్థుల భవనంలో లిఫ్ట్ కూలిపోవడంతో నలుగురు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రేటర్ నోయిడా వెస్ట్‌లోని ఆమ్రపాలి డ్రీమ్ వ్యాలీ హౌసింగ్ సొసైటీ ఓ బిల్డింగ్ నిర్మాణాన్ని చేపడుతోంది. లిఫ్ట్ పనులు చేస్తుండగా అకస్మాత్తుగా అది కుప్పకూలింది. ఈ ఘటనలో లిఫ్ట్ కిందే ఉన్న నలుగురు కూలీలు అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు.

జిల్లా మేజిస్ట్రేట్ మనీష్ శర్మ మాట్లాడుతూ.. "ప్రమాదంలో నలుగురు మరణించారు. ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. వారు నగర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించేందుకు కృషి చేస్తున్నాం" అని అన్నారు. ఘటనకు కారణమైన బిల్డర్ పై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# యూపీలో 1.3 లక్షల స్కూళ్లలో తనిఖీలు - యోగీ ఆదిత్యనాథ్ కీలక ఆదేశాలు..

ఉత్తర్ ప్రదేశ్ : వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలకు సిద్ధమవుతున్న సీఎం యోగీ ఆదిత్యనాథ్ ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పాలనలో సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇదే క్రమంలో రాష్ట్రంలోని 1.3 లక్షల ప్రభుత్వ స్కూళ్లలో సేఫ్టీ ఆడిట్ కు యోగీ ఆదిత్యనాథ్ ఆదేశాలు జారీ చేశారు. స్కూళ్లలో భద్రత, భవనాల నాణ్యతను పరిశీలించేందుకు వీలుగా ఈ ఆడిట్ కొనసాగనుంది. తద్వారా విద్యార్థులు చదువుకునే చోట భద్రంగా ఉండాలనేది సర్కార్ ఉద్దేశం. ఉత్తరప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం భవనాల భద్రత, వినియోగాన్ని నిర్ధారించడానికి 1.3 లక్షలకు పైగా ప్రభుత్వ పాఠశాలలపై ఆడిట్ నిర్వహించాలని నిర్ణయించింది. పాఠశాల భవనాల పరిశీలన, క్యాంపస్ బయటి ప్రాంతాలతో పాటు గదుల్లో పరిశీలనల కోసం విద్యా శాఖ ఆడిట్ చెక్‌లిస్ట్ ఇచ్చింది. పాఠశాల భవనాలను చాలా మంచివి, మంచివి, చెడ్డవి, చాలా చెడ్డవిగా వర్గీకరించాలని ప్రాథమిక విద్యాశాఖాధికారులందరినీ డైరెక్టర్ జనరల్ స్కూల్ ఎడ్యుకేషన్ విజయ్ కిరణ్ ఆనంద్ కోరారు. భార్య టార్చర్ తో నరకం చూస్తున్నాను, బెంగళూరు ఇంజనీరు ఏం చేశాడంటే ?, మొబైల్ లో ! రాష్ట్రంలోని స్కూళ్లలో సరిహద్దు గోడ, నేల, గోడలలో ఇటుక పనితనం, మెట్లు, ర్యాంప్‌లు, మరుగుదొడ్లు, అగ్ని, విద్యుత్, వరద భద్రత వంటి అంశాలపై ఆధారపడి వీటికి రేటింగ్ ఇస్తారు. శిథిలమైన భవనాల పునర్నిర్మాణంతో



పాటు, విస్తృతమైన పాఠశాల భద్రతా ఆడిట్ నిర్వహించడం ద్వారా నిర్మాణాల స్థిరత్వం కోసం ఇప్పటికే ఉన్న భవనాలను తనిఖీ చేస్తున్నామని అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటికే 13,698 పాఠశాల భవనాలు ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉన్నట్లు విద్యాశాఖ గుర్తించింది. వీటిలో 7,100 పాఠశాలల్లో కూల్చివేత పనులు కొనసాగుతున్నాయి. రాష్ట్రంలోని స్కూళ్లలో నిలువు గోడలు, స్లాబ్‌ల పరిశీలన కోసం పగుళ్లు, సీపేజ్, తేమ వంటి లోపాలను గుర్తించాలని అధికారులకు ఆదేశాలు వెళ్లాయి. ఇందుకోసం నాలుగు అంశాలతో కూడిన మార్గదర్శకాలు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు.త్వరలో ఈ తనిఖీలు పూర్తి చేసి అధికారులు ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నారు.

# విజయవంతంగా నాలుగోసారి ఆదిత్య ఎల్1 కక్ష్య పెంపు

బెంగుళూరు : సూర్యుడి అధ్యయనం కోసం చేపట్టిన ఆదిత్య-ఎల్1 మిషన్ సక్సెస్‌ఫుల్‌గా సాగుతోంది. ఆ ఉపగ్రహం ఎల్1 పాయింట్ వైపు వెళ్తోంది. అయితే ఇవాళ తెల్లవారు జామున ఆదిత్య ఎల్1.. మరో కక్ష్యలోకి ప్రవేశించింది. నాలుగో సారి కక్ష్య పెంపు సజావుగా సాగినట్లు ఇస్రో తన ఎక్స్ అకౌంట్‌లో పేర్కొన్నది. ఈ ఆపరేషన్ చేపట్టిన సమయంలో.. మారిషస్, బెంగుళూరు, షార్, పోర్టు బ్లెయిర్‌లో ఉన్న ఇస్రో స్టేషన్లు ఆ శాటిలైట్‌ను ట్రాక్ చేసినట్లు వెల్లడించాయి. ఫిజి దీవుల నుంచి ఆదిత్య ఎల్1కు




చెందిన పోస్టు బర్న్ ఆపరేషన్స్ పర్యవేక్షిస్తున్నారు. కొత్త కక్ష్య 256 కి.మీ x121973 కి.మీ దూరంలో ఉన్నట్లు ఇస్రో పేర్కొన్నది. మళ్లీ ఈ నెల 19వ తేదీన కక్ష్య పెంపు ఉంటుందని ఇస్రో తెలిపింది. ట్రాన్స్ లాగ్రాజియన్ పాయింట్ 1 లోకి వెళ్తుందని, భూ కక్ష్య నుంచి ఆదిత్య దూరం అవుతుందని ఇస్రో పేర్కొన్నది. 19వ తేదీన ఉదయం 2 గంటలకు ఈ ఆపరేషన్ చేపట్టనున్నారు.

## వెంటిలేటర్‌పై జవాన్ మూవీని చూసిన షారుక్ ఖాన్ ఫ్యాన్



న్యూఢిల్లీ : అభిమాన హీరో మూవీని చూసేందుకు ఫ్యాన్స్ ఎంతవరకైనా వెళుతుంటారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ వెంటిలేటర్‌పై ఉన్న ఫ్యాన్ తన అభిమాన హీరో షారుక్ ఖాన్ లేటెస్ట్ మూవీ జవాన్‌ను చూసేందుకు థియేటర్‌కు వెళ్లారు. హృదయాన్ని తాకే ఈ ఘటన నెటిజన్లను ఆకట్టుకుంటోంది. షారుక్ జవాన్ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబడుతూ సరికొత్త రికార్డులు క్రియేట్ చేస్తోంది. వెంటిలేటర్‌తోనే అభిమాని జవాన్ మూవీని వీక్షించాడు.

## సేవింగ్స్‌ని వరద బాధితులకు విరాళంగా ఇచ్చిన సీఎం

హిమాచల్ ప్రదేశ్ : భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలం అయిన హిమాచల్ ప్రదేశ్‌ని వ్యక్తిగతంగా ఆదుకోవడానికి సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు తీసుకున్న నిర్ణయంపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. సీఎం తన జీవిత కాల సేవింగ్స్‌ని వరద బాధితులకు సాయంగా అందించారు. శుక్రవారం రూ.51 లక్షల సేవింగ్ మనీని ఆయన భార్య కమలేష్ ఠాకూర్ తో కలిసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రబోధ్ సక్సేనాకు సంబంధిత చెక్కును అందజేశారు. సీఎం మాట్లాడుతూ.. 'నా పర్సనల్ సేవింగ్స్ నుంచి ఇస్తున్న ఈ మనీ బాధితులకు ఉపయోగపడుతుందని భావిస్తున్నాను. విపత్తు సహాయ నిధికి చిన్నారులు తమ దగ్గర దాచుకున్న సేవింగ్స్ ని సాయంగా ఇచ్చారు. ఆఫీసర్లు, ఎంప్లాయిస్, పింఛను తీసుకునే వృద్ధులు సైతం ఈ సాయం లో పాలుపంచుకున్నారు. అలాంటప్పుడు నేనెందుకు చేయకూడదు. అందుకే నా సేవింగ్స్ అన్నింటనీ ఇచ్చేస్తున్నా' అని అన్నారు. వరదల కారణంగా నష్టపోయిన హిమాచల్ ప్రదేశ్ లో బాధితులకు సాయం చేయాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి విన్నవించారు. అందుకు ఎంతో స్పందన రాగా.. తన వంతు సాయంగా ముఖ్యమంత్రి కూడా డబ్బులు ఇవ్వడంపై ప్రశంసలు కురుస్తున్నాయి.



## ప్రపంచ సుందరి పోటీలకు వయోపరిమితి రద్దు

- తొలిసారిగా అన్నివయసుల వారికికి మిస్ యూనివర్స్ బ్యూటీ కాంటెస్ట్



పట్నా : ప్రతి సంవత్సరం ప్రపంచ సుందరి అందాల పోటీలు జరుగుతాయనే అందరికీ తెలుసు.. ఈ పోటీల్లో పాల్గొనే వారికి కొన్ని నియమనిబంధనలు ఉంటాయి. అయితే ఇటీవల మిస్ యూనివర్స్ పోటీలో పాల్గొనేవారి గరిష్ట వయోపరిమితిని తొలగించింది. న్యూయార్క్ ఫ్యాషన్ వీక్‌లో 'టానర్ ఫ్లెచర్స్ బ్యూటీ పేజెంట్ షో' సందర్భంగా మిస్ యూనివర్స్ ఆర్గనైజేషన్ పలుమార్పులను ప్రకటించింది. 1952 నుంచి జరుగుతోన్న ఈ అందాల పోటీల్లో పాల్గొనే పోటీదారులకు గతంలో 28 ఏళ్ల వయోపరిమితి ఉండేది. దానిని ఆర్గనైజేషన్ తాజాగా రద్దు చేసింది. తొలిసారి 29 ఏళ్ల ఆర్ బోన్నీ గాబ్రియెల్ విశ్వ సుందరి కిరీటాన్ని అధిష్ఠించి వరించింది. దీంతో మిస్ యూనివర్స్ కిరీటాన్ని దక్కించుకున్న అతిపెద్ద వయస్కురాలిగా రికార్డు బ్రేక్ చేసినట్లైంది. అయితే ఈ పోటీల్లో పాల్గొనేవారికి కనీస వయసు ఇప్పటికీ కనీసం 18 సంవత్సరాలుగానే ఉంది. దీనిలో ఆర్గనైజేషన్ ఎటువంటి మార్పు తీసుకురాలేదు.

న్యూయార్క్ ఫ్యాషన్ వీక్ సందర్భంగా ప్రపంచ సుందరి బెన్నీ గాబ్రియెల్ మీడియాతో మాట్లాడుతూ.. ఒక మహిళ పోటీ పడి గెలుపొందడానికి వయస్సు ఎప్పటికీ అడ్డంకి కాదని పేర్కొంది. అమె యాటిట్యూడ్‌ను సంస్థ ప్రశంసించింది. గతేడాది మిస్ యూనివర్స్ ఆర్గనైజేషన్‌ని 20 డాలర్ల మిలియన్లకు కొనుగోలు చేసిన ట్రాన్స్‌జెండర్ వ్యవస్థాపకురాలు అన్నే జక్కాఫాంగ్ జక్రాజుతాటిప్ మిస్ యూనివర్స్ ఆర్గనైజేషన్ నిర్ణయాన్ని ప్రసంశించారు.జక్కాఫాంగ్ జక్రాజుతాటిప్.. నాయకత్వంలో వివాహిత, విడాకులు తీసుకున్న, గర్భిణీ అయిన మిస్ యూనివర్స్ పోటీదారులపై ఉన్న ఆంక్షలు తొలగించారు.

# రష్యా రక్షణ వ్యవస్థలను ధ్వంసం చేసిన ఉక్రెయిన్, రష్యాకు కిమ్ మద్దతు

కీవ్: ఇటీవల రష్యా ఆక్రమిత క్రిమియా లోని సెవెస్తపోల్ నౌకాశ్రయంపై విరుచుకుపడిన ఉక్రెయిన్.. తాజాగా మాస్కోకు చెందిన అధునాతన గగనతల రక్షణ వ్యవస్థను ధ్వంసం చేసినట్లు తెలిపింది. ఉక్రెయిన్ సెక్యూరిటీ సర్వీస్, నౌకాదళం కలిసి.. క్రిమియా పశ్చిమాన ఉన్న యెపటోరియా సమీపంలోని రష్యన్ స్థావరంపై క్షిపణులు, డ్రోన్లతో దాడి చేసినట్లు కీవ్ ఇంటెలిజెన్స్ వర్గాలు వెల్లడించాయి. అక్కడ ధ్వంసం చేసిన ఎ300, ఎస్400 గగనతల రక్షణ వ్యవస్థల విలువ రూ.9 వేల కోట్లుగా ఉంటుందని చెప్పింది. మరోవైపు.. తమ గగనతల రక్షణ వ్యవస్థ క్రిమియాలో రాత్రికి రాత్రే 11 ఉక్రెయిన్ డ్రోన్లను కూల్చేసినట్లు రష్యా తెలిపింది. పెట్రోలింగ్ నౌకపై దాడిని అడ్డుకున్నట్లు పేర్కొంది. దీంతోపాటు నల్ల సముద్రంలో ఓ ఉక్రెయిన్ బోట్ను ధ్వంసం చేసినట్లు వెల్లడించింది. ఇదిలా ఉండగా.. సెవెస్తపోల్ నౌకాశ్రయంపై ఉక్రెయిన్ జరిపిన దాడుల్లో రెండు రష్యన్ నౌకలకు నష్టం వాటిల్లిన విషయం తెలిసిందే. 24 మందికి గాయాలయ్యాయి. క్రిమియాలో రష్యాకు ఇది ప్రధాన నౌకాస్థావరం. ఇటీవలి కాలంలో క్రిమియాపై జరిగిన అతి పెద్ద దాడుల్లో ఇదొకటని యుద్ధ విశ్లేషకులు చెబుతున్నారు.



రష్యా- అమెరికాల మధ్య ఘర్షణాపూరిత వాతావరణం మరింత వేడెక్కేలా కనిపిస్తోంది. అమెరికాకు చెందిన ఇద్దరు దౌత్యవేత్తలను బహిష్కరిస్తున్నట్లు రష్యా విదేశాంగశాఖ తాజాగా ప్రకటించడమే దీనికి కారణం. స్థానిక అమెరికా ఎంబసీలోని ఫస్ట్ సెక్రెటరీ, సెకండ్ సెక్రెటరీ జెఫ్రీ సిలిన్, డేవిడ్ బెర్న్స్టెయిన్లు వారం రోజుల్లో దేశం విడిచి వెళ్లాలంటూ అమెరికా రాయబారి లిన్నే ట్రేసీకి సమాచారం అందించింది. ఆతిథ్య దేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు ఆమోదయోగ్యం కాదని, వాటిని అణిచివేస్తామని రష్యా స్పష్టం చేసింది.

## చైనా వంతెన ప్రాజెక్టులో క్రేన్ కూలి ఆరుగురు మృతి



నైరుతి చైనాలో టవర్ క్రేన్ కూలిపోవడంతో ఆరుగురు కార్మికులు మరణించారు. ఈ ప్రమాదంలో ఐదుగురు. గాయ పడినట్లు చైనా మీడియా పెర్కొంది. జియాన్యాంగ్ నగరంలోని టువో నదిపై ఎక్స్ప్రెస్వే వంతెన నిర్మాణంలో క్రేన్ కూలిపోవడంతో ఆరుగురు మరణించారని, ఐదుగురికి పైగా గాయపడ్డారని అధికారులు తెలిపారు. క్రేన్ పడిపోవడానికి గల కారణాలపై విచారణ జరుపుతున్నారు. తువో నదిపై ఎక్స్ప్రెస్వే వంతెనను నిర్మించే పనిలో సిచువాన్ ప్రావిన్స్ రాజధాని జియాన్యాంగ్ నగరంలో బుధవారం ఈ సంఘటన జరిగిందని నగర రవాణా బ్యూరో తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేసిన చిన్న ప్రకటనలో తెలిపింది. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, ప్రమాదం జరిగిన ప్రదేశం సబ్సిడీతో కూడిన పబ్లిక్ హౌసింగ్ ప్రాజెక్ట్ కోసం భారీ నిర్మాణ స్థలంలో భాగం. కూలిపోవడానికి గల కారణాలపై పోలీసులు విచారణ చేపట్టారు.

## తోటి కార్మికుడి వేలు కొరికిన భారతీయుడు..

### 10 నెలలు జైలుశిక్ష విధించిన సింగపూర్ కోర్టు

ఒక భారతీయుడు తోటి కార్మికుడి వేలు కొరికాడు. మద్యం మత్తులో తోటి భారత సంతతి వ్యక్తి చూపుడు వేలును కొరికేసిన కేసులో భారత సంతతి వ్యక్తికి సింగపూర్ కోర్టు 10 నెలల జైలు శిక్ష విధించింది. శుక్రవారం తీర్పు వెలువరించినట్లు సింగపూర్ మీడియా కథనాలు ప్రసారం చేసింది. నిందితుడు తంగరాసు రంగస్వామి(40), ఇతను ఎక్స్కవేటర్ ఆపరేటర్గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ టెక్నీషియన్ అయిన నాగూరన్ బాలసుబ్రమణ్యన్ (50)ని ఉద్దేశ్యపూర్వకంగా గాయపరిచినట్లు అంగీకరించాడు. నేరం జరిగిన సమయంలో ఇద్దరు భారతీయులు బెడోక్లోని పారిశ్రామిక ప్రాంతమైన కాకీ బుకిట్లోని వేర్వేరు విదేశీ కార్మికుల వసతి గృహాలలో నివసిస్తున్నారని ది స్ట్రెయిట్స్ టైమ్స్ నివేదించింది. అయితే నాగూరన్ తెగిపోయిన వేలు భాగాన్ని కనుగొనలేకపోయారు.

ఈ ఏడాది ఏప్రిల్ 22న బాలసుబ్రమణ్యన్, మరో భవన నిర్మాణ కార్మికుడు రామమూర్తి అనంతరాజ్ ఇద్దరూ కలిసి మద్యం సేవించారు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న రంగస్వామి వీరిపై అరవటం మొదలు పెట్టాడు. దాంతో నిశ్శబ్దంగా ఉండాలని రామమూర్తి చెప్పాడు. గొడవ పెద్దది కావడంతో బాలసుబ్రమణ్యన్ ఇరువురికి సర్ది చెప్పే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో బాలసుబ్రమణ్యన్ ఎడమ చేతి చూపుడు వేలు రంగస్వామి నోట్లోకి వెళ్లింది. అప్పటికే కోపంతో రగిలి పోతున్న రంగస్వామి ఆ వేలును గట్టిగా కొరికి.. వదలకుండా అలాగే పట్టుకున్నాడు. ఈ క్రమంలో ఇరువురూ కిందపడిపోయారు. రామమూర్తి విడిపించే ప్రయత్నం చేసినా రంగస్వామి వెనక్కి తగ్గలేదు. ఈ పెనుగులాటలో చివరికి బాల సుబ్రమణ్యన్ వేలు తెగిపోయింది. తీవ్ర రక్తస్రావం కావడంతో అతడు ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు వచ్చి బాధితుడిని అస్పత్రికి తరలించారు. తెగిన వేలు భాగం కనిపించకపోవడంతో వైద్యులు అలాగే వేలుకు శస్త్రచికిత్స చేశారు. ఆ తరువాత న్యాయం కోసం బాధితుడు కోర్టును ఆశ్రయించాడు. బాల సుబ్రమణ్యన్ తరపున డిప్యూటీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కై చెంగన్ కోర్టులో వాదించారు. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ టెక్నీషియన్ అయిన తన క్లయింట్కు వేలు కోల్పోయి వృత్తి పరంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆయన న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. నిందితుడికి 10 నెలలు లేదా ఏడాది జైలు శిక్ష విధించాలని కోరారు. ఈ వాదనతో ఏకీభవించిన న్యాయస్థానం నిందితుడు రంగస్వామికి 10 నెలల జైలు శిక్ష విధిస్తున్నట్లుగా తీర్పు వెలువరించింది.

## 10 నిమిషాల్లో 28 వేల అడుగుల కిందకొచ్చిన విమానం



అమెరికాలో ఓ విమానంలో ప్రయాణికులు భయానక అనుభవాన్ని ఎదుర్కొన్నారు. వారు ప్రయాణిస్తున్న యునైటెడ్ ఎయిర్ లైన్స్ విమానం 10 నిమిషాల్లో 28 వేల అడుగుల కిందకు వేగంగా దిగడంతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. చివరకు విమానం క్షేమంగా ల్యాండ్ కావడంతో ఊపిరి పీల్చుకున్నారు. విమానంలో పీడనానికి సంబంధించిన సమస్య తలెత్తడంతో విమానాన్ని వేగంగా కిందకు దించాల్సి వచ్చిందని విమానయాన సంస్థ తెలిపింది. యునైటెడ్ ఎయిర్ లైన్స్ కు చెందిన విమాన ప్రయాణికులకు ఈ అనుభవం ఎదురైంది. ఫ్లైట్ 510 బుధవారం నెవార్క్ నుంచి రోమ్ కి బయలుదేరింది. అయితే క్యాబిన్ ప్రెజర్ తో సమస్య ఎదురైంది. బోయింగ్ 777 విమానంలో 270 మంది ప్రయాణికులు, 14 మంది సిబ్బంది ఉన్నారని యునైటెడ్ ఎయిర్ లైన్స్ ప్రతినిధి తెలిపారు. మౌయి లోని నెవార్క్ లిబర్టీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే సమస్య తలెత్తడంతో కేవలం 10 నిమిషాల్లో 28 వేల అడుగుల కిందకు దిగాల్సి వచ్చింది. ఆ తర్వాత న్యూజెర్సీకి తిరిగి వెళ్లింది. రాత్రి 8.37 గంటలకు టేకాఫ్ అయి.. 12.27 గంటలకు తిరిగి విమానాశ్రయంలో ల్యాండ్ అయింది. సమస్య తలెత్తినప్పటికీ.. ఫ్లైట్ సురక్షితంగా ల్యాండ్ అయినట్లు యునైటెడ్ ఎయిర్లైన్స్ తెలిపింది. విమానంలో పీడన సమస్య తలెత్తడంతోనే విమానం 10 నిమిషాల్లో 28 వేల అడుగుల కిందకు రావాల్సి వచ్చిందని ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ తెలిపింది. ప్రయాణికులకు మరో విమానంలో వారి గమ్యస్థానానికి పంపించినట్లు యునైటెడ్ ఎయిర్ లైన్స్ తెలిపింది.

## పీఓకేలో ఉగ్రవాదులకు పాక్ సాయం... చైనా ఆయుధాలను అందిస్తున్న ఐఎస్ఐ



భారత్లో విధ్వంసం సృష్టించాలని చూస్తున్న దాయాది పాక్ కుతంత్రాలు మరోసారి బయటపడ్డాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్లోని శిబిరాల్లో ఉన్న ఉగ్రవాదులకు పాక్ గూఢచర్య సంస్థ ఐఎస్ఐ అధునాతన చైనా ఆయుధాలను అందిస్తోందని భారత నిఘా వర్గాలు హెచ్చరించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. పిస్తోళ్లు, గ్రనేడ్లు, నైట్ విజన్ పరికరాలు తదితర ఆయుధాలను ఉగ్రవాదులకు అందజేస్తున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. వీటిని చైనీస్ డ్రోన్ల సాయంతో పీవోకేలోకి తరలిస్తున్నట్లు సమాచారం. అంతేగాక, భారత భూభాగంలోకి చొరబడేందుకు ఉగ్రవాదులకు డిజిటల్ మ్యాప్ షీట్లు, నేవిగేషన్ పరికరాలను కూడా అందిస్తున్నట్లు నిఘా వర్గాలకు సమాచారం. పీవోకేలో ఉన్న ఉగ్రవాదుల రహస్య సంభాషణలు.. భారత నిఘా ఏజెన్సీలకు చిక్కకుండా అత్యాధునిక ఎన్ క్రిప్టెడ్ కమ్యూనికేషన్ పరికరాలను కూడా ముష్కరులకు అందజేసినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఈ సమాచారంపై నిఘా వర్గాలు దర్యాప్తు సంస్థలను హెచ్చరించినట్లు తెలుస్తోంది.

భారత్లోకి చొరబడి విధ్వంసం సృష్టించేందుకు పాక్ ఆక్రమిత కశ్మీర్లో దాయాది ఉగ్ర కార్యకలాపాలు నిర్వహిస్తోందని గతంలోనూ నిఘా వర్గాలు హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే అప్రమత్తమైన భద్రతా బలగాలు.. నియంత్రణ రేఖను దాటుకుని దేశంలోకి ప్రవేశించేందుకు ముష్కరులు చేసే యత్నాలను ఎప్పటికప్పుడు భగ్నం చేస్తూనే ఉన్నాయి. ఇదిలా ఉండగా.. ఇటీవల పాక్ ఆక్రమిత కశ్మీర్లో ఓ లష్కరే తోయిబా ఉగ్రవాది గుర్తుతెలియని దుండగుల కాల్పుల్లో హతమయ్యాడు. అయితే, ఈ ఘటనకు ప్రతీకారంగా.. లష్కరే అనుబంధ సంస్థ ఉగ్రవాదులు అనంత్నాగ్ రెచ్చిపోయారు. ముష్కరులు జరిపిన దాడిలో ఇద్దరు సైనికాధికారులు, ఓ డీఎస్పీ అమరులైన విషయం తెలిసిందే. ఈ ఘటన నేపథ్యంలోనే అనంత్నాగ్లో ముష్కరుల వేట కొనసాగుతోంది.

## నైజీరియా యువకుడు టవర్ ఎక్కి.. గిన్నిస్ వరల్డ్ రికార్డ్

### - ఫుట్బాల్ను బ్యాలెన్స్ చేస్తూ 250 అడుగుల పొడవైన రేడియో టవర్పైకి 150 మెట్లు ఎక్కాడు





సాధారణంగా ఫుట్బాలు మనం అరచేత బ్యాలెన్స్ చేయాలంటేనే కిందా, మీదా పడతాం. అలాంటిది ఓ నైజీరియా యువకుడు అరుదైన ఫీట్ సాధించి ఏకంగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్లో స్థానం సంపాదించాడు. వివరాల్లోకి వెళితే.. టోనీ సోలమన్ కు చిన్నప్పటి నుంచి ఓ కోరిక ఉండేది. అదేంటంటే.. ఎవ్వరూ సాహసం చేయని పనులు చేసి తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవాలని అనుకుంటూ ఉండేవాడు. ఈ క్రమంలో నైజీరియాలోని బయెల్సా స్టేట్లో, టోనీ సోలమన్ తన తలపై ఫుట్బాల్ను నైపుణ్యంగా బ్యాలెన్స్ చేస్తూ 250-అడుగుల (76-మీటర్) రేడియో టవర్పైకి చేరుకోవడానికి 150 మెట్లు అధిరోహించడం ద్వారా విశేషమైన ఘనతను సాధించాడు. ఈ ఫీట్ తో సోలమన్ గిన్నిస్ బుక్ రికార్డ్ సాధించాడు. అందుకు సంబంధించిన వీడియో ను గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గతంలో తన ట్విట్టర్ ఖాతాలో 'ఈ రికార్డు కోసం పర్వతారోహకుడు టోనీ సోలమన్ రెండు నెలల కఠోర సాధన చేశాడు. అతడి సాహసం ఇతరులకు స్ఫూర్తిదాయకం' అంటూ ట్వీట్ చేసింది.

టోనీ సోలమన్ దాని కోసం రెండు నెలల శిక్షణను వెచ్చించినట్లు వెబ్సైట్ పేర్కొంది, అతను విఫలం కాలేడనే నమ్మకంతో తన ఖాళీ సమయాన్ని ప్రాక్టీస్ చేయడానికి ఉపయోగించాడు. రికార్డు ప్రయత్నంలో, టోనీ నిటారుగా ఉన్న ఆరోహణకు అస్పష్టంగా కనిపించాడు, అధిరోహణను పూర్తి చేయడానికి కేవలం 12న్నర నిమిషాల సమయం తీసుకున్నాడు. టోనీ మొత్తం 150 మెట్లు ఎక్కినందుకు చాలా సంతోషంగా ఉన్నాడు, అతను బంతిని కిందకు విసిరి, పెద్ద పిడికిలి పంపుతో ఉత్సాహపరిచాడు. "ఇది సులభం కాదు," అతను చెప్పాడు. "దీని కోసం వారి సౌకర్యాన్ని ఉపయోగించుకోవడానికి నన్ను అనుమతించినందుకు నైజీరియన్ సివిల్ డిఫెన్స్ బేల్సా స్టేట్ కమాండ్కి నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను.


సీఐడీ దర్యాప్తు తీరు రాజ్యాంగ విరుద్ధం
ఆయాచిత లబ్ధి చేయాలని చంద్రబాబు, వైఎస్ ఏనాడూ కోరలేదు
అధికారం ఉందని అడ్డదారులు తొక్కితే ప్రజలు బుద్ధి చెబుతారు
'ఈటీవీ'తో ఏపీ మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం
ఉండదని స్పష్టం చేశారు. అమలు తీరులో తప్పులు జరిగితే సంబంధిత అధికారినే బాధ్యుడిని చేయాలని, ముఖ్యమంత్రి లేదా మంత్రిని
తుందని పేర్కొన్నారు.
'ఈటీవీ'తో మాట్లాడారు...
వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న జగన్ రెడ్డి
నాకు లబ్ధి చేకూర్చాలని చంద్రబాబు ఏనాడు నన్ను కోరలేదు..
ఆయన హయాంలో జాతీయ క్రీడలు కూడా నిర్వహించాను